http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 4 జూలై 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828





# లోకల్ బాడీ ఎన్నికలకు రెడీ

- త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం
- త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.
- స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే

హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికల నగరా మోగనుందని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణలో పల్లెల్లో త్వరలోనే ఎన్నికల జాతర మొదలు కానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు సీఎంను కలవగా.. వారితో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గచ్చిబౌలి, బాగ్ లింగంపల్లిలోని తమ ట్రస్ట్ భవనాలకు పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరగా.. ఈ విషయాన్ని పరిశీలిస్తానని సీఎం హామీ ఇచ్చారు. సేవాభావంతో పనిచేస్తున్నందున పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరారు. కాగా, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. సెప్టెంబర్ 30, 2025లోపు సర్పంచ్ ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పును వెలువరించింది. ప్రభుత్వం 30 రోజులు, ఎన్నికల సంఘం 60 రోజులు సమయం కోరినప్పటికీ న్యాయస్థానం 90 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. తెలంగాణలో సర్పంచుల పదవీకాలం 2024 ఫిబ్రవరి 1న ముగియగా, మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది జనవరి 26న పూర్తయ్యింది.అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ, 50 శాతం రిజర్వేషన్లు మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం రిజర్వేషన్లపై తర్జనభర్జన పడుతోంది. చట్టప్రకారం బీసీలకు రిజర్వేషన్ ఖరారు కాకుంటే పార్టీ తరపున అయినా అమలు చేయాలని భావిస్తోంది. అందుకు కసరత్తు సైతం మె?దలుపెట్టింది. ఇక ఇటీవల హైకోర్టు తీర్పుతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం అయింది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సైతం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేయటంతో ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సమరానికి సిద్ధమవుతున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈనెల 4న హైదరాబాద్ కు రానున్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగే గ్రామస్థాయి కార్యకర్తల స మావేశంలో ఆయన పాల్గొని దిశా నిర్దేశనం చేయనున్నారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయడానికి నాయకులకు కార్యకర్తలకు పలు సూచనలు చేయనున్నారు. స్థానిక సమరానికి - మిగతా3లో



## భారత్‌పై ‘ఆర్థిక బంకర్ బస్టర్’

- అమెరికాకు ఆందోళనలు తెలియజేశామన్న జైశంకర్
- తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నాం
- ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉంది
- ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం

# పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ

- ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నాం
- మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నాం
- జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ
- పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్

హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవస రాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను - మిగతా3లో



## కేసీఆర్ మాట్లాడితే నేను మాట్లాడతా.. వారితో సంబంధం లేదు

- హరీష్‌రావు ఉత్తి ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కాదు
- అసెంబ్లీకి ప్రతిపక్ష నేత వచ్చి మా తప్పు ఒప్పులను చెప్పాలి.
- కేసీఆర్ సలహాలు ఇస్తే స్వీకరిస్తాం.

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్నిఅంశాలపై చర్చ జరుపుతామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. కేసీఆర్, మేము ఉద్యమంలో పని చేశామని, తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కోమటిరెడ్డి అన్నారు. తమకు హరీష్ రావు, కేటీఆర్‌లతో సంబంధం లేదని, వారు తమ లెక్కల్లోకి రారని - మిగతా3లో



## భాజపాతో ‘చేయి’కలిపింది

- కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు: కేజ్రీవాల్
- ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో అధికార భాజపాకు కాంగ్రెస్ సహకరించింది
- కాంగ్రెస్ సారథ్యంలో విపక్ష పార్టీలతో ఏర్పాటైన ‘ఇండియా’ కూటమి కేవలం గతఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించింది మాత్రమే

# తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారు

- కేసీఆర్, హరీష్‌లపై మహేష్ గౌడ్ ఫైర్
- ఒక్క నీటి బొట్టు కూడా వదలబోమని సీఎం రేవంత్‌రెడ్డి అనుకున్నారని.. కాబట్టే బనకచర్ల పనులు ఆగిపోయాయి
- తెలంగాణ రాష్ట్రంలో బీసీ బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోంది
- కవిత లేఖ రాసింది బీఆర్ఎస్ నాయకురాలిగానా.. జాగృతి నాయకురాలిగానా
- కవిత బీసీల కోసం ఉద్యమం ఎక్కడ చేసింది

హైదరాబాద్

మాజీ మంత్రి హరీష్‌రావుకి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణకు నీటి వాటాను కాలరాసిందే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు అని మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారని ధ్వజమెత్తారు. ఒక్క నీటి బొట్టు కూడా వదలబోమని సీఎం రేవంత్‌రెడ్డి అనుకున్నారని.. కాబట్టే బనకచర్ల పనులు ఆగిపోయాయని చెప్పుకొచ్చారు. గురువారం) గాంధీభవన్‌లో మహేష్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకి - మిగతా3లో



# కేరళలో 20 రోజులుగా బ్రిటిష్ ఎఫ్ 35 జెట్..
# రిపేర్ కుదరదు, ఇక మిగిలింది ఒక్కటే ఆప్షన్!



అత్యవసర పరిస్థితులతో కేరళలో దిగిన యూకే యుద్ధ విమానం ఎఫ్ 35 ఎపిసోడ్ మరో మలుపు తిరిగింది. 20 రోజుల తర్వాత మరమ్మత్తుల విషయంలో యూకే నిపుణులు చేతులెత్తేసినట్లు తెలుస్తోంది. దీంతో మిగిలిన ఒకే ఒక్క ఆప్షన్‌నే పరిశీలిస్తున్నట్లు సమాచారం. బ్రిటన్‌కు చెందిన నౌకాదళ విమాన వాహక నౌక ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో మిషన్‌లో పాల్గొంది. జూన్ 14వ తేదీన ఈ నౌక నుంచి ఎగిరిన ఎఫ్ 35 ఫైటర్ జెట్ మిలిటరీ కార్గో ఎయిర్‌క్రాఫ్ట్.. ? తిరువంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. తొలుత సాంకేతిక సమస్యగా భావించిన నిపుణులు.. త్వరగతినే ఇది రిపేర్ అవుతుందని భావించారు. అయితే.. ఇంధనం తక్కువగా ఉండడం, ప్రతికూల వాతావరణం కారణంగానే ఇది ల్యాండ్ అయ్యిందని తర్వాతే తేలింది. ఈలోపు.. ల్యాండింగ్ అనంతరం హైడ్రాలిక్ స్నాగ్ అనే లోపం తలెత్తడంతో అది గాల్లోకి లేవలేదు. అప్పటి నుంచి సిబ్బంది విమానానికి నిరంతర భద్రత కల్పించారు. అలాగే భారత వైమానిక దళం లాజిస్టికల్ సహాయం అందిస్తూ వచ్చింది. ఈలోపు.. సుమారు 40 మంది బ్రిటిష్ ఇంజనీర్లు మరమ్మతుల కోసం కేరళకు వచ్చారు. కానీ సమస్య పరిష్కారం కాకపోవడంతో విమానాన్ని విడదీసి ఆ భాగాల్ని తరలించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇన్నిరోజులకుగానూ.. విమానం పార్కింగ్, హ్యాంగర్ ఛార్జీలను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భారత వైమానిక దళం, నౌకాదళం, తిరువనంతపురం విమానాశ్రయ అధికారుల సహకారానికి హై కమిషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

మీమ్స్ వైరల్

తిరువనంతపురంలో నిలిచిపోయిన బ్రిటన్ ఎఫ్-35బీ యుద్ధ విమానం గురించి సోషల్ మీడియాలో మీమ్స్ వైరల్ అయ్యాయి. %కూాశ%లో 4 కోట్లకే అమ్మకానికి! అని ఓ యూజర్ చమత్కరించారు. ఇది స్టెల్త్ కాదు... స్టక్! అంటూ మరో వ్యక్తి పోస్ట్ చేశారు. బ్రిటన్ టెక్నాలజీ.. చివరకు భారతీయ భూభాగంలో ఓడింది అంటూ ఓ మీమ్ దేశభక్తి టచ్‌తో వైరల్ అయ్యింది. ఇది ఫైటర్ జెట్ కాదు... పార్కింగ్ జెట్ అంటూ మరో యూజర్ ఎద్దేవా చేశారు.

ఇది టూమచ్ గురూ..

ఎఫ్ 35 జెట్. స్టెల్త్ యుద్ధ విమానం.. ఫిఫ్త్ జనరేషన్ స్టెల్త్ ఫైటర్ జెట్. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన యుద్ధ విమానాల్లో ఒకటి. ఇది షార్ట్ టేకాఫ్ %ు% వర్టికల్ ల్యాండింగ్ సామర్థ్యం కలిగి ఉంది. ఇలాంటి అత్యాధునికమైన విమానాలను ఇప్పటిదాకా అమెరికా, ఇజ్రాయెల్ వంటి దేశాలే వినియోగిస్తున్నాయి. అమెరికాకు చెందిన సంస్థ ఎఫ్ 35 జెట్. స్టెల్త్ యుద్ధ విమానాలను తయారు చేస్తోంది. ఎఫ్ 35 జెట్. ధర సుమారుగా 135.8 మిలియన్ డాలర్లు అంటే దాదాపు ?1,170 కోట్ల రూపాయలు ఉంటుంది. ఈ విమానంలో ఇంజిన్, ఆయుధ వ్యవస్థలు, స్టెల్త్ టెక్నాలజీ, అధునాతన సెన్సార్లు కూడా ఉంటాయి. ఇంజిన్ ఖర్చు మాత్రమే సుమారుగా %వి%19.7 మిలియన్ (169 కోట్లు) వరకు ఉంటుంది. ఒక్క గంట ఎగరడానికి సుమారుగా 38,000 (32.88 లక్షలు) ఖర్చవుతుంది. %ఖీ-35దీ% యొక్క వార్షిక నిర్వహణ ఖర్చు సుమారుగా 6.8 మిలియన్ (58.8 కోట్లు) ఉంటుంది. అంతెందుకు.. ఈ జెట్‌లో వాడే హెల్మెట్ ధర %వి400,000 (3.4 కోట్లు). అంటే ఒక్క హెల్మెట్ ఒక లగ్జరీ కారు ధరతో సమానమన్నమాట. అంతేకాదు.. విమానాన్ని నడిపేందుకు ప్రత్యేక శిక్షణ అవసరం. ఇది కూడా ఖరీదైనదే.

**పార్కింగ్ ఫీజు ఎంత చెల్లిస్తారంటే..**

తిరువనంతపురం ఎయిర్‌పోర్టును వినియోగించుకున్నందుకు అధికారికంగా యూకే ప్రభుత్వం ఎంత పార్కింగ్ ఛార్జీలు చెల్లింస్తుంది అనే వివరాలు బయటకు రాలేదు. అయితే అది లక్షల్లోనే ఉండే అవకాశం ఉంది. తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో పార్కింగ్, భద్రత, హ్యాంగర్ ఛార్జీలు కలిపి రోజుకు ?2%-%3 లక్షలు వరకు ఉండొచ్చని విమానాశ్రయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 20 రోజుల పాటు విమానం అక్కడే నిలిచిన నేపథ్యంలో, మొత్తం ఖర్చు ?40%-%60 లక్షలు, అంతకంటే ఎక్కువ అయ్యే అవకాశం ఉంది.

# కర్ణాటకను భయపెడుతున్న హార్ట్ ఎటాక్



**బెంగళూరు :** ర్ణాటకలో గుండెపోటు మరణాలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా యువత గుండెపోటుతో మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య స్పందించి, కారణాలు తెలుసుకునేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. డాక్టర్ రవీంద్రనాథ్ నేతృత్వంలోని కమిటీ పది రోజుల్లో నివేదిక ఇవ్వనుంది. కొవిడ్ టీకాల ప్రభావం, ఇతర ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేయనున్నారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం 'హృదయ జ్యోతి', 'గృహ ఆరోగ్య' పథకాలను అమలు చేస్తోంది. పూర్తి వివరాలు మీ కోసం...కర్ణాటకను హార్ట్ ఎటాక్ భయపెడుతుంది. గత కొన్ని రోజులుగా వరుసగా యువత గుండెపోటుతో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపుతుంది. కర్ణాటక యువతలో పెరుగుతున్న గుండెపోటు మరణాల పట్ల ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి కారణాలు గుర్తించి.. ఈ సమస్య పరిష్కారం కోసం ఒక కమిటీని కూడా నియమించారు. గత నెలలో అనగా జూన్‌లో ఒక్క హసన్ జిల్లాలోనే ఇరవై మందికి పైగా గుండెపోటు కారణంగా మరణించడం చర్చనీయాంశంగా మారింది. మంగళవారం నాడు కూడా 27 ఏళ్ల సంజయ్ అనే యువకుడు గుండెపోటుతో చనిపోయాడు. ఈ గుండెపోటు మరణాలకు గల కారణాలు, ఇందుకు పరిష్కారం చూపాలంటూ సీఎం సిద్ధ రామయ్య జయదేవ హృద్రోగ ఆసుపత్రుల డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాథ్‌ను ఆదేశించారు. ఆయన నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని నియమించారు. పదిరోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. దీని గురించి ఎక్స్ వేదికగా సిద్ధ రామయ్య పోస్ట్ చేశారు. యువకుల్లో ఆకస్మిక మరణాలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఫిబ్రవరిలోనే ఆదేశాలు జారీ చేశామని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా తెలిపారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారిని పరీక్షించి, సమస్యలను విశ్లేషించాలని కమిటీకి సూచించారు. కొవిడ్ టీకాల ప్రభావం, గుండె సంబంధిత సమస్యలపై అధ్యయనం కొనసాగుతోందని సీఎం వెల్లడించారు. హసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక మరణాల వెనుక గల కారణాలను గుర్తించి.. వాటిని నివారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని బీజేపీ నేతలపై ఆయన మండిపడ్డారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం హృదయ జ్యోతి, గృహ ఆరోగ్య వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. యువత, అమాయక ప్రజల జీవితాలు తమకు చాలా ముఖ్యమని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ తరహా ఆకస్మిక మరణాల వెనుక ఉన్న అసలు కారణాలను గుర్తించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వాటిని నివారించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. డాక్టర్ రవీంద్రనాథ్ మార్గదర్శకత్వంలోని నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కర్ణాటకలో ఒక్కసారిగా ఇన్ని గుండెపోటు మరణాలు నమోదు కావడం పట్ల జనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆ హక్కు ఆయనది మాత్రమే.. దలైలామా వారసుడి ఎంపికపై భారత్ స్పందన

**న్యూఢిల్లీ:** దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలకు ధర్మశాల ముస్తాబయ్యింది. మెక్లియోడ్‌గంజ్‌లోని ప్రధాన ఆలయమైన సుగ్లగ్‌ఖాంగ్‌లో వేడుకలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు భారత ప్రభుత్వం తరఫున హాజరు కాబోతున్నారు. తాజాగా.. దలైలామా వారసత్వం ఎంపికపై చర్చ నడుస్తుండడంతో ఆయన స్పందించారు. తన వారసుడి ఎంపిక ప్రక్రియ పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు గురువారం ప్రకటించారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ అదుపులో ఉండే వ్యక్తిని దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దలైలామాదే అంతిమ నిర్ణయమని కిరణ్ రిజిజు అన్నారు. "15వ దలైలామా ఎంపిక ప్రక్రియ పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుంది. దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం టిబెటన్ ఆధ్యాత్మిక నాయకుడు తప్ప మరెవరికీ లేదు. దలైలామా స్థానం టిబెటన్లకు మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులందరికీ అత్యంత ముఖ్యమైనది. తన వారసుడిని నిర్ణయించే హక్కు దలైలామాకే ఉంది" అని కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త దలైలామాను తామే ఎన్నుకుంటామంటూ చైనా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై 14వ దలైలామా టెన్జిన్ గ్యాట్సో బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దలైలామా ఎంపిక 600 సంవత్సరాలుగా బౌద్ధ సంప్రదాయాల ఆధారంగానే జరుగుతోందని, తాను ఏర్పాటు చేసిన గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్



తదుపరి దలైలామా ఎంపిక ప్రక్రియ ను చేపడుతుందని, ఇందులో ఎవరి జోక్యం ఉండబోదని కుండబద్దలు కొట్టారు. దలైలామా తన వారసుడు చైనా వెలుపల జన్మించాలని, బీజింగ్ నుంచి ఎంపిక చేసిన వ్యక్తిని ఎవరినైనా తిరస్కరించాలని ఆయన సూచించారు. అయితే చైనా 14వ దలైలామా ప్రకటనపై అభ్యంతరాలు వ్యక్తం చేసిం ది. టిబెట్ చైనాకి చెందిన భూమిగా పేర్కొంటూ.. దలైలామా ఎంపికపై తమకే హక్కు ఉందని డ్రాగన్ వాదిస్తోంది. దలైలామా, పాంచెన్ లామా, ఇతర ప్రముఖ బౌద్ధ గురువుల ఎంపిక తప్పనిసరిగా 'గోల్డెన్ అర్న్' పద్ధతిలో.. అదీ చైనా ప్రభుత్వ ఆమోదంతోనే జరగాలి అని చైనా విదేశాంగ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు. ఈ పద్ధతి 18వ శతాబ్దంలో చింగ్ వంశాధిపతి ప్రవేశపెట్టిన విధానమని పేర్కొన్న ఆమె.. చైనా ప్రభుత్వం మత స్వేచ్ఛకు కట్టుబడి ఉందని, అలాగని మత సంబంధిత వ్యవహారాలపై నియంత్రణలు, బౌద్ధ గురువుల నియామకాల కోసం ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి అని ఆమె గుర్తు చేశారు. దలైలామా వారసుడి ఎంపికను బీజింగ్ ఆమోదించాలన్న చైనా డిమాండ్‌పై అమెరికా ఇప్పటికే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇందుకోసం ఆ దేశ పార్లమెంట్‌లో ఓ ప్రత్యేక చట్టాన్ని కూడా చేసింది. వారసత్వంలో జోక్యం చేసుకోవడం మానేయాలని, మత స్వేచ్ఛను గౌరవించాలని చైనాను కోరుతూనే ఉంటుందని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తాజాగా తెలిపారు. ఇప్పుడు భారత్ కూడా ఆ జాబితాలో చేరింది. టిబెటన్ సంప్రదాయంలో.. ఒక సీనియర్ బౌద్ధ సన్యాసి ఆత్మ అతని మరణం తర్వాత ఒక చిన్నారి శరీరంలోకి ప్రవేశించి.. పునర్జన్మ పొందుతుందని నమ్ముతారు. జూలై 6, 1935న టిబెట్ క్వింఘై ప్రావిన్స్‌లోని ఒక రైతు కుటుంబంలో జన్మించిన టెన్జిన్ గ్యాట్సోను.. రెండేళ్ల వయసులో 14వ దలైలామా గుర్తించారు. అయితే కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ నేతృత్వంలోని చైనా దళాలు టిబెట్‌ను ఆక్రమించుకున్నాయి. 1959లో టిబెట్ దైవభూమి లాసాలో తిరుగుబాటు విఫలం తర్వాత వెయ్యి మందికిపైగా బౌద్ధ సన్యాసులతో దలైలామా భారత్‌కు శరణార్థిగా వచ్చి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు.

## భారత్‌పై 'ఆర్థిక బంకర్ బస్టర్'



**ఇంటర్నెట్‌డెస్క్:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్ బస్టర్' జారవిడుస్తామంటూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. క్వాడ్ సమావేశంలో పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు. జైశంకర్ వాషింగ్టన్‌లో జరిగిన ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. "మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. ఇక అవసరమైతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాలి" అని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జఠిలం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ బిల్లును ప్రస్తావించే సమయంలో సెనెటర్ లిండ్సే గ్రాహం భారత్, చైనా పేర్లను ముఖ్యంగా ప్రస్తావించడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యాను ఒప్పించేందుకు ఓ ఆయుధం వలే ఈ బిల్లును వాడాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించనున్నట్లు తెలుస్తోంది. మరో 48 గంటల్లో భారత్-అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ ఓ కొలిక్కి వస్తుందన్న వేళ జైశంకర్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

## కేరళలో విషాదం..
### కూలిన ప్రభుత్వ ఆసుపత్రి భవనం



కేరళలో విషాదం చోటు చేసుకుంది. కొట్టాయంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలోని ఒక భాగం కుప్పకూలిపోయింది. ఈ ఘోర ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. పలువురు గాయపడ్డారు. అధికారులు వెల్లడించిన వివరాలు ప్రకారం ఆసుపత్రిలోని 14వ వార్డుకు ఆనుకుని ఉన్న భవనం ఉదయం 11 గంటల ప్రాంతంలో కూలిపోయింది. తక్షణమే అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది ముందు జాగ్రత్త చర్యగా దాదాపు వంద మంది రోగులను అక్కడి నుంచి తరలించారు. ప్రమాదంలో గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అధికారులు ఆసుపత్రి వద్దకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుపోయారేమోనని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటన స్థలాన్ని ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ పరిశీలించారు. అధికారులు ఈ భవనం వాడుకలో లేదని అధికారులు చెబుతున్నారు. అయితే, భవనం కూలిపోవడానికి కొన్ని నిమిషాల ముందు కూడా ఆసుపత్రిలో రోగులు ఆ టాయిలెట్లను ఉపయోగించారంటూ కొందరు తెలిపారు.

## భాజపాతో 'చేయి'కలిపింది..



**అహ్మదాబాద్:** కాంగ్రెస్‌తో తమకు పొత్తు లేదని ఆప్ జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో అధికార భాజపాకు కాంగ్రెస్ సహకరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ సారథ్యంలో విపక్ష పార్టీలతో ఏర్పాటైన 'ఇండియా' కూటమి కేవలం గతఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించింది మాత్రమేనన్నారు. గురువారం ఆయన అహ్మదాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. 2027లో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీ చేసి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలు ఇప్పుడు భాజపా, కాంగ్రెస్‌లను కాకుండా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. "కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు. ఒకవేళ ఏదైనా పొత్తు ఉందనుకుంటే.. విశావదర్ ఉప ఎన్నికల్లో వాళ్లెందుకు మాపై పోటీ చేశారు? మమ్మల్ని ఓడించాలని చూశారు. ఓట్లు చీల్చి ఆప్‌ను ఓడించేందుకు కాంగ్రెస్‌ను భాజపా పంపించింది. కాంగ్రెస్ విఫలం కావడంతో భాజపా వారిని చీవాట్లు కూడా పెట్టింది. 'ఇండియా' కూటమి కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే. ఇప్పుడు మా వైపు నుంచి ఎలాంటి పొత్తు లేదు" అన్నారు. ఇటీవల గుజరాత్‌లోని విశావదర్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ నేత గోపాల్ ఇటాలియ విజయం సాధించిన విషయం తెలిసిందే. భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై 17వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి నితిన్ రణ్‌పారియాకు కేవలం 5501 ఓట్లు మాత్రమే వచ్చాయి. గుజరాత్‌లో నేటి నుంచి గుజరాత్ జోడో అభియాన్‌ను ప్రారంభిస్తున్నట్లు కేజ్రీవాల్ తెలిపారు. దీని ద్వారా ప్రజలు తాము ఇచ్చిన నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ఆప్‌లో చేరొచ్చన్నారు. తమ కార్యకర్తలు కూడా ప్రతి ఇంటిని సందర్శిస్తారన్నారు. ఆప్ యువకుల పార్టీ అని, అవినీతి రహిత గుజరాత్‌ను కోరుకునే యువత పెద్ద సంఖ్యలో తమతో కలిసి రావాలని ఈ సందర్భంగా కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ నీటి వాటాను ఏపీకి దారాదత్తం చేశారు

-మొదటిపేజీ తరువాయి

మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత లేఖ రాసింది బీఆర్ఎస్ నాయకురాలిగానా.. జాగృతి నాయకురాలిగానా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్లు బీసీలకు కేసీఆర్ చేసింది ఏంటని నిలదీశారు. బీసీల రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కవిత ఇప్పటిదాకా బీసీల కోసం ఒక్కమాట అయినా మాట్లాడారా అని నిలదీశారు. రాజకీయ శూన్యంలో ఉన్న కవిత.. తన ఉనికి కోసమే మాట్లాడుతోందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌తో ఆస్తి పంపకాల వాటా కోసమే కవిత తమ ప్రభుత్వం గురించి మాట్లాడుతోందని విమర్శించారు. కవిత బీసీల కోసం ఉద్యమం ఎక్కడ చేసిందని మహేష్ గౌడ్ ప్రశ్నించారు.

**బీజేపీకి మహేష్ గౌడ్ కౌంటర్**

బీజేపీకి మహేష్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ తెలంగాణ అధ్యక్ష పదవి కోసం బీసీ నాయకుడు దొరకలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అనేకమందికి అవకాశాలు ఇచ్చామని స్పష్టం చేశారు. మైనార్టీలకు త్వరలోనే అవకాశం ఇస్తామని మహేష్ గౌడ్ హామీ ఇచ్చారు.



**కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై మహేష్ గౌడ్ సీరియస్**

కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉన్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అనిరుధ్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీరియస్ అయ్యారు. అనిరుధ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉంటామని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

**రేపటి సభకు సామాజిక న్యాయ సమరభేరిగా**

**నామకరణం చేశాం: మహేష్ గౌడ్**

రేపటి సభకు సామాజిక న్యాయ సమరభేరిగా నామకరణం చేశామని మహేష్ గౌడ్ తెలిపారు. ఈరోజు (గురువారం) సాయంత్రం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హైదరాబాద్‌కి వస్తున్నారని చెప్పారు. రేపు (శుక్రవారం) పీఏసీ సమావేశంలో ఖర్గే పాల్గొంటారని అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో గ్రామ అధ్యక్షుల సమావేశాల్లో ఖర్గే పాల్గొంటారని చెప్పుకొచ్చారు. రేపటి సమావేశంలో పలువురు గ్రామ, జిల్లా కమిటీల అధ్యక్షులకు మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుంచి 500 మంది కాంగ్రెస్ నేతలు శుక్రవారం ఎల్బీ స్టేడియానికి వస్తారని మహేష్ గౌడ్ వెల్లడించారు.

కాగా..గురువారం సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్‌కి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే రానున్నారు. తాజ్ డెక్కన్ హోటల్‌లో ఖర్గే బస చేయనున్నారు. రేపు(శుక్రవారం) ఉదయం 10:30కి గాంధీ భవన్‌లో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం జరుగనుంది. 12 గంటలకు పీసీసీ ఎగ్జిక్యూటివ్స్ సమావేశంలో ఖర్గే పాల్గొననున్నారు. రాష్ట్ర రాజకీయాలు, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ వ్యూహాలపై చర్చించనున్నారు. సాయంత్రం %బాదీ% స్టేడియంలో గ్రామ అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొననున్నారు.

# జనవరి 28 నుంచి తెలంగాణ కుంభమేళ

**వరంగల్ :** ములుగు జిల్లాలో కొలువుదీరిన మేడారం సమ్మక్క, సారలమ్మపై భక్తులకు ఎంతో విశ్వాసం. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఇక్కడ జరుగుతుంది. తాడ్వాయి మండల పరిధిలోని మేడారంలో ప్రతి రెండేళ్లకోసారి ఈ మహా జాతర నిర్వహిస్తారు. అయితే వచ్చే ఏడాది(2026)లో నిర్వహించే మహా జాతరకు సంబంధించి పూజారులు కీలక ప్రకటన విడుదల చేశారు. జాతర తేదీలను ప్రకటించారు.


2026 జనవరి 28 బుధవారం సాయంత్రం 6 గంటలకు సారలమ్మ అమ్మవారు గద్దెకు విచ్చేస్తారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు గద్దెలకు చేరుకుంటారు. 2026 జనవరి 29 గురువారం సాయంత్రం 6 గంటలకు సమ్మక్క అమ్మవారు గద్దెకు విచ్చేస్తారు. 2026 జనవరి 30 శుక్రవారం భక్తులు తమ మొక్కుబడులను సమర్పించుకునే ప్రత్యేక దినంగా ఉంటుంది. 2026 జనవరి 31 శనివారం సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లు వనప్రవేశం తో జాతర ముగింపు ఘట్టం పూర్తవుతుందని పూజారులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ మేడారం జాతరలో ముఖ్యమైన ఘట్టం.. పగిడిద్దరాజును తీసుకురావడం. పగిడిద్దరాజును గిరిజన సంస్కృతి, సంప్రదాయాలతో మేడారానికి తీసుకువస్తారు. జాతరలో పగిడిద్దరాజుది ప్రత్యేక స్థానం. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని పూనుగొండ్లలో జాతరకు ఒకరోజు ముందు పగిడిద్దరాజును పెళ్లికొడుకును చేస్తారు. ఆ తర్వాత మరునాడు ఆలయానికి చేరుకొని, బలి, ప్రత్యేక పూజలు చేస్తారు. కొత్త దుస్తులతో పగిడిద్ద రాజును సిద్ధం చేసి మేడారానికి బయలుదేరుతారు. సాయంత్రానికి మేడారం చేరుకుంటారు.పగిడిద్దరాజును తీసుకొచ్చిన విషయాన్ని.. సమ్మక్క పూజారులకు కబురు పంపిస్తారు. అప్పటికే జాతర కోసం.. ఉదయం సమ్మక్క ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. కుండ రూపంలో ఉన్న సమ్మక్కను అలంకరిస్తారు. ఆ తర్వాత.. పగిడిద్ద రాజుకు ఆహ్వానం ఇస్తారు. వారిద్దరినీ ఎదురుదెరుగా కూర్చొబెట్టి.. వాయనం ఇచ్చిపుచ్చుకుని.. వివాహం పూర్తి చేస్తారు. పగిడిద్ద రాజును సారలమ్మ గద్దెల వద్దకు తీసుకుని పోతారు.అదే రోజు సారలమ్మకు కన్నేపల్లిలో ఉదయమే రెండు మూడు గంటలపాటు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం అక్కడ నుంచి మేడారం తీసుకువస్తారు. గద్దెల నుంచి ఈ ప్రాంతం



మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సారలమ్మ గద్దెకు చేరుకునే రోజే తండ్రి పగిడిద్దరాజు ప్రత్యక్షం అవుతాడు. సారలమ్మ భర్త గోవిందరాజును సైతం.. ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామం నుంచి తీసుకువస్తారు. గ్రామస్తులంతా గోవిందరాజును తీసుకుని ఊరేగింపుగా మేడారానికి వస్తారు. ఒకే రోజు సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులస్వామి గద్దెలపైకి చేరుకుంటారు.ఆ తర్వాత చిలుకలగుట్ట నుంచి సమ్మక్కను తీసుకుని వస్తారు. అధికార లాంఛనాలతో పోలీసుల తుపాకీ కాల్పుల గౌరవ వందనం, ఎదురుకోళ్ల ఘట్టంతో సమ్మక్కను ఆహ్వానిస్తారు. అయితే మేడారానికి ఈశాన్యంలో ఉన్న చిలకలగుట్టపై నారచెట్టుకింద ఉన్న కుంకుమ భరిణె రూపంలోని సమ్మక్క ఉంటుంది. ఆమెను కుంకుమ భరిణే రూపంలో పూజారులు తీసుకొస్తారు. అనంతరం గద్దెపై ప్రతిష్టిస్తారు. మేడారం జాతర మె?త్తానికి ఇదే కీలక ఘట్టం.ఈ తంతు తర్వాత ఉత్సవ మూర్తులంతా గద్దెలపై కొలువై మూడో రోజు భక్తులకు దర్శనం ఇస్తారు. అమ్మవార్లకు భక్తులు మొక్కులు సమర్పించుకుంటారు. జాతరలో చివరి రోజున దేవతలను మళ్లీ వనంలోకి పంపిస్తారు. దేవతలు.. వనప్రవేశం చేయడంతో.. మేడారం మహాజాతర పరిపూర్ణం అవుతుంది.ఈ మేడారం జాతరకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుంది. జాతర తేదీలు ఖరారైన తర్వాత? ప్రభుత్వాధికారులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి నిర్వహణ కార్యక్రమాలపై మాస్టర్ ప్లాన్ రూపొందిస్తారు. కోట్లాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి? పకడ్బందీ ఏర్పాట్లు చేస్తారు. జంపన్న వాగుతో పాటు పరిసర ప్రాంతాల్లో భక్తుల కోసం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తారు. ముఖ్యంగా శానిటేషన్ కోసం భారీగా సిబ్బందిని రంగంలోకి దించుతారు.భక్తుల రాకపోకల కోసం కూడా భారీగా ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచుతారు. హైదరాబాద్, వరంగల్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు బస్ స్టేషన్ల నుంచి ఈ జాతరకు వెళ్లేందుకు బస్సులను ఏర్పాటు చేస్తారు.

# 60 దేశాల్లో సిగాచీ పరిశ్రమ

**మెదక్:** హైదరాబాద్ శివారులోని పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి ఫ్యాక్టరీలో ఏం జరిగింది? ఘటన వెనుక మానవ తప్పిదమే కారణమా? ఆ కంపెనీ ఓనర్ హైదరాబాద్‌లో ఉన్నారా? కేవలం సెబీకి సమాచారం ఇవ్వడం వెనుక అసలు కథేంటి? ఘటన జరిగి మూడు రోజులైనా ఎందుకు స్పందించలేదు? ప్రమాదంలో ఆపరేషన్స్ వ్యవహారాలు చూస్తున్న వ్యక్తి ఉన్నారా? అందుకే మేనేజ్‌మెంట్ సైలెంట్‌గా ఉందా? ఇవే ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. హైదరాబాద్‌లోని సిగాచి పరిశ్రమలో మూడు రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. ఈ కంపెనీని స్థాపించిన వ్యక్తి నేవీ అధికారి. ఆయన నార్త్ ఇండియాకు చెందినవారు. రిటైర్‌మెంట్ తర్వాత హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ కంపెనీ వ్యవహారాలను ఓ వ్యక్తికి అప్పగించారట. ఘటనకు ముందు అతడు ఫ్యాక్టరీకి వచ్చినట్టు తెలుస్తోంది. ఆఫీసులోకి వెళ్తున్న సమయంలో భారీ ఎత్తున బ్లాస్ట్ సంభవిం చిందని అంటున్నారు. హైదరాబాద్ యూనిట్‌లో ఏం జరిగిందో యాజమాన్యానికి, సంబంధిత డైరెక్టర్లకు తెలీదని అంటున్నారు. ఈ కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్టు అయ్యింది. ఘటన తర్వాత సెబీకి సమాచారం ఇచ్చింది. దురదృష్టకరమైన ఘటన జరిగిందని చెప్పుకొచ్చింది. అందుకు సంబంధించిన ఎలాంటి కారణాలు వివరించలేదు. ఎంతమంది చనిపోయారనేది చెప్పలేదు. 90 రోజులపాటు ప్లాంట్ ఉత్పత్తి నిలిచి వేస్తున్నట్లు ప్రస్తావించిందని తెలుస్తోంది.



ఫుల్ ఇన్సూరెన్స్ ప్లాంట్ అని చెబుతూనే, పెట్టుబడుదారులను కన్వీన్స్ చేసే ప్రయత్నం చేసింది. గడిచిన రెండురోజుల్లో 11 శాతం ఆ కంపెనీ షేర్లు నష్టపోయాయి. ఘటన తర్వాత ఫీల్డ్‌లో ఎవరూ కనిపించలేదు. ఈ కంపెనీకి రబీంద్ర ప్రసాద్ సిన్హా ఛైర్మన్ కాగా, అమిత్ రాజ్ సిన్హా సీఈవో, డైరెక్టర్లు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఫార్మా కంపెనీలో కీలకమైంది మైక్రో క్రిస్టల్ సెల్యూలోస్. చెట్ల నుంచి తీసినవాటితో తెల్లటి పొడి తయారు చేస్తారు. మనం తీసుకునే టాబ్లెట్ చుట్టూ ఉండే తెల్లటి పొడి. ఆ మెటీరియల్ ఆ కంపెనీలో మేకింగ్ జరుగుతోంది. గడిచిన రెండేళ్లుగా ఆ కంపెనీకి దేశ, విదేశాలను భారీగా ఆర్డర్లు వచ్చాయి. ఆ కంపెనీ కార్యలపాలు 62 దేశాలతో కొనసాగుతున్నాయి. ఇక్కడి నుంచే ఎగుమతి చేస్తున్నారు. డ్రైయర్ యూనిట్‌లో పేలుడు సంభవించడంతో దాని ప్రభావం హెయిర్ హ్యాండ్లింగ్ యూనిట్‌పై పడిందని అంచనా వేస్తున్నారు. చివరకు మూడు అంతస్తుల భవనం నేలమట్టం అయ్యింది. హెయిర్ హ్యాండ్లింగ్‌లో యూనిట్‌ను తరచుగా తనిఖీలు చేపట్టాలి. ఆర్డర్లు ఎక్కువగా ఉండడంతో తనిఖీల విషయాన్ని పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. తనిఖీ చేయాల్సిన ప్రభుత్వ అధికారులు, ప్రతీ నెల వెళ్లి చేతులు తడుపుకుని రావడం చేస్తున్నారన్న వాదన మరోవైపు బలంగా వినిపిస్తోంది. గుజరాత్‌లో ఆ కంపెనీకి ఉన్న రెండు యూనిట్లను విస్తరించారు. హైదరాబాద్ యూనిట్ విషయానికొస్తే 6400 మెట్రిక్ టన్నులసామర్థ్యం ఉందని అంటున్నారు. అధికంగా ఉత్పత్తికి ప్లాన్ చేసి ఇబ్బందులు తలెత్తినట్టు చెబుతున్నారు. మరోవైపు సిగాచి కంపెనీ రియాక్ట్ అయ్యింది. 40 మంది మృతి చెందినట్టు తెలిపింది. 33 మందికి గాయాలు అయినట్టు వెల్లడించింది. మృతుల కుటుంబాలకు కోటి చొప్పున నష్టపరిహారం ఇవ్వనుంది. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని కంపెనీ సెక్రటరీ వివేక్‌కుమార్ తెలిపారు.

## 'కేసీఆర్ మాట్లాడితే నేను మాట్లాడతా.. వారితో సంబంధం లేదు'



-మొదటిపేజీ తరువాయి

కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

' హరీష్‌రావు ఉత్తి ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కాదు. అసెంబ్లీకి ప్రతిపక్ష నేత వచ్చి మా తప్పు ఒప్పులను చెప్పాలి. కేసీఆర్ సలహాలు ఇస్తే స్వీకరిస్తాం. తప్పులను చూపిస్తే సరిదిద్దుకుంటాం. కేసీఆర్‌తోనే లెక్క. హరీష్‌రావు ఎవరో నాకు తెలీదు. ఫోన్ ట్యాపింగ్ చేసింది హరీష్‌రావు, కేటీఆర్‌లు,. కేసీఆర్ చుట్టూ ఉంటూ కేసీఆర్‌కు చెప్పి ఫోన్ ట్యాపింగ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్‌రావు, కేటీఆర్‌లు కీలకం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.

## పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు.

ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

**హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్..**

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖార్గేతో భేటీ కానున్నారు. జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది

## లోకల్ బాడీ ఎన్నికలకు రెడీ

-మొదటిపేజీ తరువాయి

అధికార కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం అవుతోంది.ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా సత్తా చాటి మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, కార్యక ర్తలను పార్టీ పెద్దలు అప్రమత్తం చేస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ నా యకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అన్ని స్థానాల్లో పార్టీ జెండా ఎగురవేయాలని, ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారుఈ మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి గ్రామస్థాయి నుంచి కార్యకర్తలను ఖర్గే సభకు తరలించేందుకు నాయకులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పీసీసీ ఇంచార్జి లుజిల్లాల్లో పర్యటించి ఈనెల 4న జరిగే సభ పై దిశా నిర్దేశం చేశారు. పార్టీని ఉమ్మడి జిల్లా పరిధిలోని కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరింత బలోపేతం చేయడంతో పాటు నిర్మాణం చేసే దిశగా పిసిసి అడుగులు వేస్తున్న క్రమంలో జిల్లాలో పార్టీ పదవులు ఆశిస్తున్న నేతలు కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖర్గే సభకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కదిలి వచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మన జిల్లాకి చెందిన నేతలు తమకు కేటాయించిన జిల్లాలో పర్యటించడమే కాకుండా తమ ప్రాంత పరిధి నుండి కార్యకర్తలను తరలించే దిశగా ప్రయత్నిస్తున్నారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రెండు రోజులుగా పార్టీ సమావేశాలు జరుగుతున్నాయి.సభకు ఇక్కడి నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ ఇక్కడే మకాం వేసి కార్యకర్తలను సభకు సన్నద్ధం చేస్తున్నారు. సుడా ఛైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ ప్రాంతం నుండి నాయకులతో సమావేశమయ్యారు. పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు కూడా పార్లమెంట్ పరిధిలోని నాయకులతో సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొని ఖర్గే సభకు కావలసిన ఏర్పాట్లకు హామీ ఇచ్చారు. మొత్తంగా ఖర్గే సభ అనంతరం గ్రామస్థాయిలో కార్యకర్తలు, నాయకులు రెట్టింపు పని చేసేందుకు సిద్ధం చేయాలని పార్టీనిర్ణయించింది.

## మీ సేవలో మరిన్ని సేవలు

**హైదరాబాద్ :** తెలంగాణ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. మీసేవా ద్వారా మరో రెండు సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మ్యారేజ్ సర్టిఫికేట్ తో పాటు మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ ను మీసేవా ద్వారా పొందే అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ సర్కార్ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో మీ–సేవా కేంద్రాల ద్వారా వివాహ రిజిస్ట్రేషన్‌తో పాటు భూముల మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. జూన్ 30వ తేదీ నుంచే ఈ 2 కొత్త సేవల కోసం స్లాట్ బుకింగ్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. గతంలో మ్యారేజీ సర్టిఫికెట్ ను సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వద్దకు వెళ్లి అప్లికేషన్ చేసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆ సమస్య లేకుండా నేరుగా మీసేవా ద్వారానే అప్లయ్ చేసుకోవచ్చు.తాజా సేవల్లో భాగంగా?. మ్యారేజ్ సర్టిఫికేట్ పొందడానికి రూ. 200 రుసుముతో మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవచ్చు. ఆ తర్వాత వధూ వరుల మ్యారేజీ ఫోటోలు, ఆధార్ కార్డులు, వయస్సు ధ్రువీకరణ పత్రాలు, ముగ్గురు సాక్షుల ఆధార్ వివరాలు తప్పనిసరిగా సమర్పించాలి. ఈ పత్రాలన్నీ అప్‌లోడ్ చేసి వాటిని పరిశీలించిన తర్వాత అధికారులు వివాహ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారు.మరోవైపు ల్యాండ్ మార్కెట్ వాల్యూకి సంబంధించిన సేవలను కూడా మీసేవా ద్వారా పొందవచ్చు. దరఖాస్తులో జిల్లా, గ్రామం వంటి వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను సంబంధిత సబ్– రిజిస్ట్రార్ కార్యాలయం 24 గంటల్లోనే పరిశీలించి మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లోనీపల్లి గ్రామానికి చెందిన దుబ్బ మోహన్ అకస్మాత్తుగా మరణించడం జరిగింది ఈ విషయాన్ని ఉప్పల వెంకటేష్ మిత్ర మండలి సభ్యులు సిద్ద గొని రమేష్ గౌడ్ ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడు కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్మగోనీ నాగయ్య గౌడ్ గుద్దటి బాలరాజు దూల గేల్వయ్య కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్య బృందాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, జూలై – 03:** క్లిష్టమైన సర్జరీలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు పెద్దపల్లి ప్రభుత్వ హాస్పిటల్ వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 31 సంవత్సరాల మహిళ పోతుల స్రవంతి గత కొంత కాలంగా గ్లాడ్ బ్లాడర్ లో స్టోన్స్ తో కడుపు నొప్పి, వాంతులు లాంటి సమస్య లతో బాధ పడుతుంది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లాప్రో స్కోపిక్ ద్వారా గ్లాడ్ బ్లాడర్ సర్జరీ లు నిర్వహిస్తున్నారని తెలుసుకోని, మూడు రోజుల క్రితం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ నం సంప్రదించారు ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంటనే స్పందించి అవసరమైన రక్త పరీక్షలు, స్కానింగ్, 2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహించి పేషెంట్ ను అడ్మిట్ చేసుకొని, గురువారం విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ చేయడం జరిగింది. ఇలాంటి కార్పొరేట్ సర్జరీలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం వల్ల పెద్దపల్లిలోని పేద ప్రజలకు చాలా ఉపయోగకరంగా వుంది అని పేషెంట్ బంధువులు సంతృప్తి వ్యక్తం చేసారు. అదే విధంగా పెద్దపల్లిలో ఉండే 36 సంవత్సరాల గడ్డం కవిత, గర్భ సంచిలో గడ్డలతో తీవ్ర రక్త శ్రావంతో గత కొంత కాలంగా బాధ పడుతున్నది. ఇట్టి పేషెంట్ డా. అనసూయ, డా. శ్రీధర్ లను సంప్రదించగా వెంటనే స్పందించి సదరు పేషెంట్ ను అడ్మిట్ చేసుకొని స్కానింగ్, 2 డి ఎకో, రక్త పరీక్షలు చేశారు. సదరు మహిళకు గతంలో మూడు పెద్ద ఆపరేషన్ లు జరిగినాయి. ఇలాంటి పేషెంట్ కు 4వ ఆపరేషన్ చేసినప్పుడు పేగులు, ముత్రాశయం గర్భ సంచికి అత్తుకొని ఉండడం వలన ఈ నాలుగో ఆపరేషన్ సంక్లిష్టంగా ఉంటుంది. ఈ పేషెంట్ కు డా. అనసూయ, డా. స్వాతి, డా. శ్రీధర్ వైద్యం బృందం ఈ సర్జరీ ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న నవ జాత శిశు కేంద్రం లో ఈ రోజె పది మంది నవ జాత శిశువు లు చికిత్స పొందుతున్నారు. దీనిలో ఒక శిశువు కు సి పాప్ ద్వారా కృత్రిమ శ్వాస అందించడం కూడా జరుగుతుంది. ఇలాంటి అన్ని రకాల వైద్య సేవలు పెద్దపల్లి జిల్లా ప్రజలు వినియోగించు కోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## తగ్గేదే లేదు.. మీనాక్షి నటరాజన్‌కు తేల్చి చెప్పిన కొండా దంపతులు

**వరంగల్ :** వరంగల్ కాంగ్రెస్ పార్టీలో ఏర్పడిన అంతర్గత సంక్షోభంలో కొండా దంపతులు ఏ మాత్రం తగ్గాలని అనుకోవడం లేదు. కొండా దంపతులు కావాలా.. తాము కావాలో తేల్చుకోవాలని ఇతర నేతలు అల్టిమేటం జారీ చేయడంతో చివరికి మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు వారిద్దరిని పిలిచి మాట్లాడారు వివరణ తీసుకున్నారు. కొండా దంపతులు కూడా పదహారు పేజీల్లో వరంగల్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నేతలపై, వారు చేస్తున్న వ్యవహారాలపై నివేదిక ఇచ్చారు. తర్వాత మీడియాతో మాట్లాడి తాము తగ్గేది లేదన్న సంకేతాలు ఇచ్చారు. తాను బలహీవర్గాల ప్రతినిధినని ఎవరికీ భయపడబోనని కొండా మురళి స్పష్టం చేశారు. ఒకరిపై ఎప్పుడూ కామెంట్లు చేయమన్నారు. రేవంత్ రెడ్డి మరో పదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యమని కొండా మురళి విధేయత చూపారు. మంత్రికి సంబంధం లేకుండా ఆలయ కమిటీలు వేస్తున్నారు. మంత్రికి తెలియకుండా పోస్టింగ్ లు ఇస్తున్నారు. కడియం శ్రీహరి అక్రమ మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. పని చేసే వాళ్లపై రాళ్లు వేస్తారు. మేం ప్రజలకోసం పని చేస్తున్నామన్నారు. తన కుమార్తె రాజకీయాన్ని కొండా సురేఖ సమర్థించారు. ఎవరి రాజకీయాలు వాళ్లవని తన కుమార్తె పరకాల నుంచి రాజకీయాలు చేయాలనుకుంటున్నారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను బతికించడమే కొండా మురళి ఉద్దేశం. రాహుల్ ను ప్రధాని చేయడం, రేవంత్ అన్నను పదేళ్లు సీఎంగా ఉండటం నా ఉద్దేశం. లోకల్ బాడీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో అన్ని కాంగ్రెస్ గెలిచేలా పని చేస్తామన్నారు. కొండా మురళికి ఎమ్మెల్సీ కి అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను గెలిపించే బాధ్యత తీసుకుంటామన్నారు. మీనాక్షి నటరాజన్ దగ్గర కూడా వారు ఏ మాత్రం తగ్గలేదు. ఇతర నేతలపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. దీంతో ఇతర నేతలు, కాంగ్రెస్ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

## తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం: కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

**సి.బెళగల్ :** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కేడిసిసి బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం సి.బెళగల్ గ్రామపంచాయతీ నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కి తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమాలను వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే వృద్ధాప్య పింఛన్లను వెయ్యి రూపాయలు పెంచి ప్రస్తుతం 4000 రూపాయలను అందిస్తుందని, వికలాంగుల పెన్షన్లను మూడువేల రూపాయలు పెంచి ప్రస్తుతం 6,000 రూపాయలు అందిస్తుందని తెలిపారు.

# జాతీయ పతాక రూపకర్త



భారతీయులు సగర్వంగా, సగౌరవంగా తలెత్తి వందనం చేసే, భారత సార్వభౌమాధికారానికి ప్రతీక అయిన త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య. స్వాతంత్ర్య సమరయోధునిగా, వ్యవసాయ, భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా, జపనీస్ భాషా బోధకునిగా, చిత్రకారునిగా, వివిధ దేశాల పర్యాటకునిగా, బహుముఖ ప్రజ్ఞ కలిగిన వెంకయ్యను భారతీయులంతా గుర్తు చేసుకోవాల్సిన సందర్భం అనివార్యం. 1878 ఆగస్టు 2న కృష్ణాజిల్లా పెద్ద కళ్ళేపల్లెలో, జన్మించిన వెంకయ్య, భట్లపెనుమర్రిలో విద్యాభ్యాసం ముగించుకొని, తన 19 వ ఏట ముంబై వెళ్లి సైన్యంలో చేరారు. మద్రాసులో ప్లేగు ఇనస్పెక్టరు శిక్షణ పూర్తి చేసి, కొంతకాలం బళ్లారిలో ప్లేగ్ ఇనస్పెక్టరుగా పనిచేసారు. అతని జ్ఞాన దాహం అంతులేనికి. శ్రీలంక వెళ్ళి కొలంబోలోని సిటీ కాలేజీలో పొలిటికల్ ఎకనమిక్స్ ప్రత్యేక విషయంగా చదివి కేంబ్రిడ్జ్ సీనియర్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. కొంతకాలం రైల్వేలో గార్డుగా పనిచేసాడు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి లాహెూర్ లోని డి.ఎ.వి. కాలేజీలో చేరి, సంస్కృతం, ఉర్దూ, జపాన్ భాషల్లో మంచి పాండిత్యం సంపాదించారు. జపాన్ భాషలో అనర్గళంగా మాట్లాడే వెంకయ్య గారిని "జపాన్ వెంకయ్య" అని పిలిచేవారు. 1899 – 1902 మధ్య డచ్ సైన్యానికి వ్యతిరేకంగా, దక్షిణాఫ్రికాలో బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్కడే ఆయనకు స్వాతంత్రోద్యమ నిర్దేశకులు, భావిభారత జాతిపిత మహాత్మా గాంధీతో పరిచయం ఏర్పడింది. దక్షిణాఫ్రికాలో ఉండగా మహాత్మా గాంధీని కలిశారు. గాంధీతో వెంకయ్యకు ఏర్పడిన ఈ సాన్నిహిత్యం అర్ధశతాబ్దం పాటు నిలిచింది. భూగర్భ ఖనిజ శాస్త్రవేత్తగా మైకా, వజ్రాలపై ఆయన విస్తృత పరిశోధనలు జరిపారు. స్వదేశం వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్థాన్ లు చూచి వచ్చారు. గాంధీజీ పరిచయం అయిన నాటి నుండి జాతీయ జెండా ఎలా ఉండాలనే సమస్యనే తన అభిమాన విషయంగా పెట్టుకొని, దాని గురించి దేశంలో ప్రచారం ప్రారంభించారు. 1913 నుండి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరై, నాయకులందరితోనూ జాతీయ పతాక రూపకల్పన గురించి చర్చలు జరిపారి.

1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు. 1916 లో "నీడ్ ఫర్ నేషనల్ ఫ్లాగ్" పేరున 30 నమూనాలతో జాతీయ పుస్తక రచన గావించారు. ఈ గ్రంథానికి అప్పటి వైస్రాయ్ కార్యనిర్వాహక సభ్యుడైన కేంద్రమంత్రి సర్ బి.ఎన్.శర్మ ఉత్తేజకరమైన పీఠిక రాశారు. 1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో వెంకయ్య తయారు చేసిన జాతీయ జెండానే ఎగుర వేశారు. 1919లో జలంధర్ వాస్తవ్యులైన "లాలా హన్స్ రాజ్" మన జాతీయ పతాకంపై రాట్నం చిహ్నముంటే బాగుంటుందని సూచించగా గాంధీజీ దాన్ని అంగీకరించారు. 1921లో అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలు బెజవాడలో జరిగాయి. గాంధీజీ వెంకయ్యను ఆ సమావేశానికి పిలిపించి కాషాయం, ఆకుపచ్చ రంగులు కలిగి, మధ్య రాట్నంగల ఒక జెండాను చిత్రించమని కోరారు. మహాత్ముడు సూచించిన ప్రకారంగానే, ఒక జెండాను సమకూర్చాడు వెంకయ్య. అనంతరం వచ్చిన ఆలోచనల మేరకు, సత్యం, అహింసలకు ప్రత్యక్ష నిదర్శనమైన, తెలుపు రంగు కూడా ఉండాలని గాంధీజీ అభిప్రాయ పడగా, వెంకయ్య ఆ జెండాలో అదనంగా తెలుపు రంగును చేర్చి, నేటి త్రివర్ణ పతాకాన్ని దేశానికి ప్రసాదించారు. "మడత పెడితే పిడికెడే కానీ, కోటానుకోట్ల భారతీయుల ప్రియ వస్త్రం"గా "గాంధీజీ"చే, వెంకయ్య రూపకల్పన చేసిన జాతీయ పతాకం ప్రశంసా పాత్రమైంది. 1947, జూలై 22 వ తేదీన భారత రాజ్యాంగ సభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మానం చేస్తూ, మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దాని స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని చిహ్నంగా ఇమిడ్చారు. చిహ్నం మార్పు తప్పితే పింగళి వెంకయ్య రూపొందించిన జెండాకు నేటి జెండాకు తేడా ఏమీ లేదు. అశోకుని ధర్మచక్రం మన పూర్వ సంస్కృతికి సంకేతం. పింగళి వెంకయ్య 1906 నుంచి 1922 వరకు భారత జాతీయోద్యమం లోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నారు. వందేమాతరం, హెూమ్‌రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా ఉన్నారు. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఆయన బెంగుళూరు, మద్రాసు లలో "రైల్వే గార్డు"గా పనిచేశారు. ఆ తరువాత కొంత కాలము బళ్లారిలో "ప్లేగు అధికారి"గా ప్రభుత్వ ఉద్యోగము చేశారు. వెంకయ్యలో ఉన్న దేశభక్తి ఆయనను ఎంతో కాలము ఉద్యోగము చేయనివ్వలేదు. 1906 నుండి 1922 వరకు జాతీయోద్యమాలతో పాటు మునగాల పరగణా నడిగూడెంలో జమీందారు రాజా బహదూర్ నాయని రంగారావు కోరిక మేరకు, నడిగూడెంలో నివాసముండి, పత్తి మొక్కలలోని మేలు రకముల పరిశోధనలో వినియోగించారు. నడిగూడెంలో వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించాడు. ఈ పరిశోధనలలో "కంబోడియా పత్తి" అను ఒక ప్రత్యేక రకమైన పత్తి మీద విశేష కృషి చేశారు. ఆయన కృషిని ఆనాటి బ్రిటీషు ప్రభుత్వముకూడా గుర్తించడముతో ఆయనకు "పత్తి వెంకయ్య" అని పేరు వచ్చింది. తరువాత నెల్లూరు చేరి, 1924 నుండి 1944 వరకు అక్కడే ఉంటూ మైకా (అభ్రకం) గురించి పరిశోధన చేశారు. వజ్రకరూరు, హంపిలలో ఖనిజాలు, వజ్రాలు గురించి విశేషంగా పరిశోధనలు జరిపి ప్రపంచానికి తెలియని వజ్రపు తల్లిరాయి అనే గ్రంథం రాసి 1955లో దాన్ని ప్రచురించారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత ప్రభుత్వం వెంకయ్యను ఖనిజ పరిశోధక శాఖ సలహాదారుగా నియమించింది. ఆ పదవిలో ఆయన 1960 వరకు పనిచేసారు. అయితే వెంకయ్య జీవిత చరమాంకం దయనీయ స్థితిలో ముగిసింది. 1960 లో భారత ప్రభుత్వం భూగర్భ ఖనిజాలు సంస్థ సలహాదారునిగా వెంకయ్యకు ఇచ్చే గౌరవ వేతనాన్ని సైతం నిలిపి వేసింది. వృద్ధాప్యంలో ఆర్థిక బాధలు ఆయనను చుట్టు ముట్టాయి. మిలటరీలో పని చేసినందుకు విజయవాడ చిట్టినగరులో ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో, ఆయన గుడిసె వేసుకొని దారిద్ర్య జీవితాన్ని గడపవలసి వచ్చింది. జీవితాంతం దేశం కొరకు, స్వాతంత్ర్యం కొరకు పోరాడిన వెంకయ్య చివరి రోజుల్లో తిండికి కూడా మొహం వాచి, నానా అగచాట్లు పడినట్లు ' త్రివేణి ' సంపాదకులు డా. భావరాజు నరసింహారావు పేర్కొన్నారు. అంతిమదశలో విజయవాడలో డా. కె.ఎల్.రావు, డా.టి.వి.ఎస్.చలపతిరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు మున్నగు పెద్దలు 1963 జనవరి 15న వెంకయ్యను సత్కరించి, కొంత నిధిని అందించారు. కన్నుమూసే ముందు ఆయన చివరి కోరికను వెల్లడిస్తూ " నా అంత్య దశ సమీపించింది. నేను చనిపోయిన తర్వాత త్రివర్ణ పతాకాన్ని నా భౌతిక కాయంపై కప్పండి. శ్మశానానికి చేరిన తర్వాత ఆ పతాకం తీసి అక్కడ ఉన్న రావి చెట్టుకు కట్టండి. ఇది నా తుది కోరిక " అన్నారు. ఆత్మాభిమానానికి మారుపేరైన వెంకయ్య, కడు పేదరికాన్ని అనుభవిస్తూ, 1963 జూలై 4న విజయవాడలో తుది శ్వాస వదిలారు. 1964 లో జూలైలో నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, వెంకయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించినా, విజయవాడ గాంధీ హాల్ నందు విగ్రహావిష్కరణ జరిగినా, భారతీయులు ఆచంద్ర తారార్కం గుర్తుంచు కోవలసిన పింగళి వెంకయ్యకు... రావలసిన గౌరవం రాకపోవడం నిజంగా బాధాకరం. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేసి ఆయన దర్శన భాగ్యం ప్రజలకు లభింపజేసి, కొంతలో కొంతైనా ప్రజలకు గుర్తుండేలా చేసింది.

## రాంచందర్ రావు నేతృత్వం

# బిజెపికు ఆశాజనకం

తెలంగాణ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న వేళ, భారతీయ జనతా పార్టీకి తగిన పునర్నిర్మాణం అత్యవసరమై ఉంది. బహుముఖ సమస్యలు, లోపాలు, విభేదాల మధ్య బీజేపీకి స్థిరతనిచ్చే నాయకత్వం కోసం అన్వేషణ కొనసాగింది. అటువంటి సమయంలో పార్టీకి నూతన అధ్యక్షుడిగా న్యాయవాది, రాజకీయ విశ్లేషకుడు, ఉద్యమ నేత ఎన్. రాంచందర్ రావు బాధ్యతలు చేపట్టడం ఒక ఆశాజనక పరిణామం. పౌరహక్కుల పరిరక్షణకు తన వృత్తి జీవితాన్ని అంకితం చేసిన ఆయన, ఇప్పుడు పార్టీ హక్కులను రక్షిస్తూ, క్యాడర్ చైతన్యాన్ని మేల్కొలిపే మార్గదర్శిగా మారే అవకాశముంది. రాంచందర్ రావు రాజకీయాల్లో నిబద్ధత, న్యాయబద్ధత, సంయమనం అనే మూల విలువలతో కొనసాగుతున్న నాయకుడు. ఆయన వృత్తి జీవితంలో న్యాయస్థానం వేదికగా న్యాయ పోరాటాలు చేసిన తీరు, ప్రజా సమస్యలపై తనదైన శైలిలో ప్రశ్నించిన తీరు, శాసన మండలిలో వాదనల్లో నిరూపించిన నైపుణ్యం... ఇవన్నీ ఆయన సామర్థ్యానికి నిదర్శనాలు. ఎలాంటి ప్రచారాలకీ, పదవులకీ గురి కాకుండా, స్వయంగా ఓ వృత్తిపరమైన, సేవా పూరితమైన వ్యాపకం ద్వారా రాజకీయ వేదికపైకి వచ్చిన ఆయనకి కలిగిన విశ్వసనీయత బీజేపీకి కొత్త శక్తిని సమకూర్చే అవకాశం ఉంది. రాష్ట్ర బీజేపీలో ముడిపడి ఉన్న వర్గీయ పోరాటాల నివారణ రాంచందర్ రావు ముందున్న తొలి సవాల్. పార్టీ కేంద్రానికి అత్యంత సన్నిహితంగా ఉన్న నేతల వర్గం, స్థానికంగా ప్రజల్లో మద్దతు గడించిన నేతల వర్గం మధ్య నెలకొన్న విభేదాలను సమర్థంగా సమతుల్యం చేయగల నేతగా ఆయనపై అంచనాలు ఏర్పడుతున్నాయి. ఎందుకంటే ఆయన ఎలాంటి వర్గానికీ వీరాభిమానిగా కాదు, బీజేపీ వ్యవస్థానికే శ్రద్ధగల వాడిగా గుర్తింపు పొందారు. ఎవరి అభిప్రాయాన్నయినా వినగల ఓర్పు, ఒత్తిళ్ల లోను సంయమనం పాటించే చిత్తశుద్ధి ఆయన ప్రత్యేకత. ఈ లక్షణాలు వర్గ పోరును పరిష్కరించడంలో ఆయన్ని దృఢమైన మధ్యవర్తిగా నిలబెట్ట గలవు.

గత ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో టికెట్లు లభించక, ప్రచారంలో ప్రాధాన్యత రాకపోయిన నాయకులు, కార్యకర్తలు – వీరిలో ఏర్పడిన అసంతృప్తిని పరిష్కరించాల్సిన బాధ్యత కొత్త నాయకత్వంపై ఉంది. రాంచందర్ రావు వీరిని కలిసే దశలో నేరుగా స్పందించే వ్యక్తి. ఆయనకు బాధితుల బాధను అర్థం చేసుకునే సామర్థ్యమే కాదు, సంస్థాగత పరిష్కారాలను క్రమబద్ధంగా అమలు చేసే పరిపక్వత కూడా ఉంది. అందువల్ల అసంతృప్తులను మాటలతో కాదు, చర్యలతో చల్లార్చగల నేతగా ఆయన నుంచి పార్టీ కార్యకర్తలు ఆశలు పెట్టుకున్నారు. తెలంగాణ బీజేపీలో పెద్ద సమస్యగా మారిన అంశం క్యాడర్ నిరాసక్తత. కార్యకర్తలు అనిశ్చిత స్థితిలో ఉండడం, విభిన్న వర్గాలకు దూరంగా మారడం, ఆధునిక ప్రచార పద్ధతులకు లోబడిన కొందరు నాయకుల చేతుల్లో పార్టీ పరిమిత మవడం వల్ల గ్రాస్ రూట్ స్థాయిలో అసంతృప్తి తలెత్తింది. రాంచందర్ రావు నియోజకవర్గ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు, బూత్ స్థాయిలో తిరిగి పనిచేసే స్వచ్ఛత కలిగిన గుణాత్మక కార్యాచరణను రూపొందించే సామర్థ్యం కలిగిన నేత. ఆయన వ్యక్తిగత జీవితంలో ఉండే క్రమశిక్షణను పార్టీలోకి చేర్చి, ఒక చక్కటి చైతన్యాన్ని నింపగలరన్న విశ్వాసం కార్యకర్తల్లో ఉంది. కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతలు – ముఖ్యంగా ఇతర పార్టీల నుంచి చేరిన వారితో సామరస్యం నెలకొల్పడమన్నదీ ఓ సవాల్. పాతవారిని నిర్లక్ష్యం చేయకుండా, కొత్తవారిని ఆసక్తితో కలుపుకుంటూ... ఈ రెండు వర్గాల మధ్య సంభాషణకు వేదికగా ఉండగల నాయకుడు రాంచందర్ రావు. ఆయన మాట్లాడే తీరులో పొలిటికల్ శబ్దం కన్నా, సామరస్యాన్ని సూచించే సున్నిత భాష ఉంటుంది. అలాంటి చతురత రాజకీయాల్లో కొద్దిమందికే సాధ్యం. తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉన్నప్పటికీ, బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా నిలబడలేక. పోవడంలో ప్రధాన కారణం – రాజకీయ దూకుడు లేకపోవడమే. ఈ స్థితిని మారుస్తూ, నిరుద్యోగం, విద్యా, వ్యవసాయ సమస్యలపై బలమైన ఉద్యమాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత రాంచందర్ రావుపైనే ఉంది. ఆయన గతంలో న్యాయ వేదికలపై చేసిన ఉద్యమాలు, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్యమంలో పాల్గొన్న తీరు ఇప్పుడు బీజేపీ ఉద్యమాల్లో ప్రత్యక్షించాల్సిన మార్గాన్ని సూచిస్తాయి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పార్టీకి ఇప్పుడే వ్యూహాత్మక ప్రణాళిక అవసరం. బూత్ కమిటీల పునర్వ్యవస్థీకరణ, సోషల్ మీడియా ప్రచార వ్యూహాలు, సామాజిక వర్గాల తత్వాల అర్థం, వాటిపై అవగాహన కలిగిన ప్రణాళికలు... ఇవన్నీ రాంచందర్ రావు వంటి పరిణతితో కూడిన నాయకుడి చేతిలో రూపొందితేనే విజయవంత మవుతాయి. రాంచందర్ రావు న్యాయవాది కాబట్టి, విశ్లేషణాత్మకంగా ఆలోచించే శైలి ఆయన రాజకీయ నిర్ణయాలకు కూడ అన్వయించ గలదు.

పోటీదారుల గౌరవాన్ని నిలుపుతూ, వారిని సమర్థవంతంగా ఉపయోగించుకునే విధానాన్ని అమలు చేయగల నాయకుడిగా రాంచందర్ రావు వ్యవహరించ గలరన్న నమ్మకం ఉంది. పార్టీలో పోటీ తత్వాన్ని అంతరంగిక విభేదంగా కాక, బలంగా మార్చే శక్తిని ఆయన దృక్పథం కలిగించి చూపగలదు. ఎవరి వైపు మొగ్గు చూపక, పార్టీ ప్రయోజనాలకే పెద్దపీట వేసే నైతిక స్థైర్యం ఆయన వ్యక్తిత్వాన్ని ప్రత్యేకంగా నిలబెడుతుంది. రాంచందర్ రావు కు గల ప్లస్ పాయింట్స్...ఆయన తక్కువ గొడవలతో, ఎక్కువ ప్రభావాన్ని చూపగల నాయకుడు. వాదనకు పదును, వ్యవహారానికి సంయమనం కలగలిపిన నాయకుడు. వర్గీయ సర్దుబాట్లకు అనువైన వ్యక్తిత్వం. న్యాయవాది శైలి ద్వారా వ్యవస్థాపిత రాజకీయం. ఢిల్లీ మద్దతుతో పాటు, రాష్ట్ర క్యాడర్‌కు అవగాహన ఉన్న వ్యక్తి. దూకుడు రాజకీయం కాకుండా, దృఢమైన వ్యవస్థాపక దిశలో పార్టీని నడిపించే శక్తి. ఇవన్నీ సమీక్షిస్తే, బీజేపీకి రాంచందర్ రావు నాయకత్వం ఒక వ్యూహాత్మక వనరుగా మారవచ్చునన్న అంచనాలు కొట్టిపారేయ లేనివి. పార్టీకి నూతన దిశ, క్యాడర్‌కి ప్రేరణ, ప్రజల్లో విశ్వాసం, రాజకీయ ప్రత్యామ్నాయంగా నిలవగల సామర్థ్యం – ఈ నాలుగు అంశాల సమ్మిళితి ఈ నాయకుడిలో కనిపిస్తుంది. ఈ సందర్భంగా బీజేపీ తన గమనాన్ని క్రమబద్ధత, క్రమశిక్షణ, ప్రజాసమస్యల పట్ల స్పందనలతో నింపుకుని ముందుకు నడిచే అవకాశాన్ని చేజార్చు కోకూడదు. నాయకత్వ మార్పు అపహాస్యం కాకూడదు. రాంచందర్ రావుతో ఆ అవకాశం ఇప్పుడు బీజేపీ ముందుంది. ఆ అవకాశాన్ని ఎంతవరకు వినియోగించు కుంటుందో? ఏ మేరకు సఫలీకృతం అవుతుందో! వేచి చూడాలి.

# నైని బ్లాక్ కు బలవంతంగా కార్మికుల ను పంపొద్దు

## గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్.



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ఒరిస్సా లోని నైని బ్లాక్ కు సింగరేణి కార్మికులను, ఉద్యోగులను బలవంతంగా పంపొద్దని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఒరిస్సా లోని నైని బ్లాక్ కోసం క్లర్క్ లను, సెక్యూరిటీ గార్డు లను మరియు ఇతర వృత్తులలో పని చేస్తున్న కార్మికులను సర్క్యులర్ జారీ చేస్తూ బలవంతంగా పంపుతుందని ఇది సరైన విధానం కాదని, దీనిని గుర్తింపు సంఘం ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. ఒరిస్సా లోని నైని బ్లాక్ కు పంపడం వల్ల కార్మికులు బాషా, కుటుంబాన్ని షిఫ్ట్ చేయడం తదితర ఇబ్బందులకు గురవుతారని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం కు అవసరం ఉంటే ఎవరైనా కార్మికులు వెళ్ళేందుకు ఇష్టపడితే సర్క్యులర్ జారీ చేయాలని ఆయన సూచించారు. లేకుంటే ఒరిస్సా రాష్ట్రంలో నోటిఫికేషన్ ద్వారా అక్కడి వారిని తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా క్లరికల్ విభాగంలో 365 ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిందని వెంటనే మెరిట్ ఆధారంగా వాటిని భర్తీ చేయాలని ఆయన కోరారు. యాక్టింగ్ క్లర్క్ లు కూడా రెగ్యులరైజ్ చేయాలని వారు కోర్టు కు వెళ్ళారని, దానిని యాజమాన్యం కోర్టు కేసు ను వెకేట్ చేయించి వారిని ఖాళీల ఆధారంగా నిబంధనల ప్రకారం తీసుకోవాలని ఆయన కోరారు. కార్మికుల కు కొన్ని సంఘాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని పట్టించుకోవద్దని, ఏఐటియుసి ఏదైతే కార్మికుల కు చెప్పిందే అదే చేస్తుందని ఆయన అన్నారు. ఏఐటియుసి గెలిచిన తరువాత ఎలాంటి అవకతవకలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని యాజమాన్యం కు సూచించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు సయ్యద్ సోహేల్, బండి మల్లేష్, ఎం.ఎ.గౌస్, కొరిమి శ్రావణ్ కుమార్, ఎ.రవికుమార్, పెద్దెల్లి శంకర్, దాసరి రామస్వామి, కల్వల జగన్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణంపై హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ తో సింగరేణి కీలక ఒప్పందం

కేంద్ర మంత్రి సమక్షంలో సంతకాలు

7కోట్ల మొక్కలను నాటడమే లక్ష్యం

సింగరేణి ఎండి బలరాం



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** పచ్చదనాన్ని పెద్ద ఎత్తున పెంచాలన్న కేంద్ర పర్యావరణ అటవీ శాఖల ఆదేశాలకు అనుగుణంగా సింగరేణి ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటడానికి పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి ప్రముఖ యోగా,పర్యావరణ పరిరక్షణ సంస్థ హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ (కన్హా ఆశ్రమం)తో సింగరేణి ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.గురువారం హైదరాబాద్ సమీపంలోని కన్హా శాంతివనం ఆశ్రమంలో కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందం పై సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్,హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సంజయ్ సెహగల్ సంతకాలు చేశారు.ఇదే తరహా ఒప్పందాన్ని కోల్ ఇండియా కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ తో కుదుర్చుకుంది.ఈ సందర్భంగా సింగరేణి ఎండి బలరాం మాట్లాడుతూ ఒప్పందం ప్రకారం సింగరేణి ప్రాంతంలో కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేయడం,పెద్ద ఎత్తున మొక్కలను నాటడం,పెంచడంతో పాటు ఎకో పార్కులను నిర్మించడం,హరిత కంచెల ఏర్పాటు వంటి పర్యావరణహిత చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు.ఓపెన్ కాస్ట్ ల ఓవర్ బర్డెన్ డంపుల పై,ఖాళీ ప్రదేశాలలో బొగ్గు,రవాణా బెల్టులకు,రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచనున్నారు.ప్రతీ ప్రదేశంలో నాటిన మొక్కలు 90% పై వృక్షాలుగా పెరగడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలలో సమీప గ్రామాల ప్రజలను కూడా భాగస్వాములను చేస్తూ వారి అవసరాలకు,ఉపాధి కల్పనకు కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ పనిచేస్తుందన్నారు. సింగరేణి ఇప్పటికే పెద్ద ఎత్తున మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేసినట్లు వెల్లడించారు.14,900 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 7కోట్ల మొక్కలను నాటి వాటిని వనాలుగా పెంచుతామని,కేంద్ర పర్యావరణ,అటవీ శాఖల ఆదేశం మేరకు ఈ చర్యలను మరింత ఉధృతం చేసేందుకు కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) వారితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు బలరాం పేర్కొన్నారు.సింగరేణి విస్తరించిన ఆరు జిల్లాలలో అవసరమైన చోట ఈ తరహా పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి కన్హా ఆశ్రమ సహకారాన్ని తీసుకోవడానికి ఈ ఒప్పందం అవకాశం ఉపయోగపడుతుందన్నారు.కన్హా ఆశ్రమం వారు యోగా కార్యక్రమాలు,పర్యావరణహిత చర్యలను పెద్ద ఎత్తున చేపట్టి మంచి పేరును సాధించారని,ఈ సంస్థతో కలిసి సింగరేణిలో పర్యావరణహిత,సమాజహిత కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ సహాయ కార్యదర్శి సతీష్ చంద్ర దూబే,బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేంద్ర సింగ్ బ్రార్,సింగరేణి డైరెక్టర్ (పా) గౌతం పొట్రు పాల్గొన్నారు.

# రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు

- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్
- త్వరలో స్కానింగ్ పరికరం, ఫోటో థెరపి, వార్మర్ల ఏర్పాటు
- సామాజిక ఆసుపత్రి, ఎం.సి.హెచ్ లో బయో మెట్రిక్ అటెండెన్స్, సిసి కేమేరాల ఏర్పాటు
- మంథని సామాజిక ఆసుపత్రిని తనిఖీ చేసిన డి.సి.హెచ్.ఎస్



**అగ్నిధార న్యూస్ మంథని :** రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని క్లిష్టమైన కేసులు మినహా ఎటువంటి కేసులను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు.గురువారం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ మంథని సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.....**

గత వారం మంత్రి శ్రీధర్ బాబు రివ్యూ మీటింగ్ లో మంథని సామాజిక ఆసుపత్రి నుండి రిఫరల్స్ ఎక్కువగా చేస్తున్నారని, వైద్యులు సకాలంలో స్పందించడం లేదని, ఇటువంటి లోపాలను సరి చేయాలనీ మంత్రి ఆదేశించారని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు మంథనిలోని సామాజిక ఆసుపత్రి, ఎంసిహెచ్ రెండు ఆసుపత్రులలో బయోమెట్రిక్ పరికరాలు, సి సి కెమెరా లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పార్టీషన్ ద్వారా ఓ పి గదులను పెంచి పేషెంట్ యొక్క గొప్యతను కాపాడేవిదంగా చర్యలు చేపడుతామని తెలిపారు.గర్భిణీ స్త్రీలు ఆసుపత్రి పైన నమ్మకం పెంచుకొనే విదంగా ఒక స్కానింగ్ పరికరం, నవ జాత శిశువు లకు ట్రీట్మెంట్ చేయడానికి ఒక ఫోటో థెరఫీ, వార్మర్ లను జిల్లా కలెక్టర్, పెద్దపల్లి సహకారం తో అతి త్వరలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పేషెంట్ రిఫరల్ పైన దృష్టి సారించి అత్యవసరం అయినా, క్లిష్ట పరిస్థితి లో వున్నా పేషెంట్ తప్ప మిగతా పేషెంట్ లకి మంథని ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యం అందేవిదంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ పర్యటనలో డి.సి.హెచ్.ఎస్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ సామంత్ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి మంథని పట్టణ కమిటీ నియామకం



**అగ్నిధార న్యూస్ మంథని :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సూచన మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ అధ్యక్షతన పట్టణ కమిటీ ఏర్పాటు చేయగా ఈ కమిటీలో పట్టణ ఉపాధ్యక్షులుగా ఆకుల అరుణ్, దాసరి శ్రవణ్, బొల్లంపల్లి లక్ష్మణ్, శ్రీరామోజు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శులుగా సామల అశోక్ ,ఎడ్ల సాగర్ కార్యదర్శులుగా పార్వతి విష్ణు ,మాచీడి శ్రీధర్ ,వేల్పుల సత్యం,దూడపాక రోజా కోశాధికారిగా వొడ్నాల శ్రీనివాసు లను నియమించారు. ఈ కమిటీ సభ్యులు పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి ల ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసులో బాధ్యతలు స్వీకరించి నిస్వార్థంతో నిజాయితీతో శ్రమించి మంథని పట్టణంలో ప్రతి వార్డులో ప్రతి బూత్ స్థాయిలలో పార్టీని బలపరచడమే లక్ష్యంగా పని చేస్తామని వాగ్దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి కమిటీ సభ్యుడికి చంద్రుపట్ల సునీల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ విజయ బావుటా ఎగరవేయాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన మెన్నేని విజయలక్ష్మికి కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి మల్లేష్ సీఎంఆర్ఎఫ్ 60 వేల రూపాయలు చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఈదునూరి మల్లేష్ మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు చెక్కును అందజేశానని తెలిపారు. ఆయనతోపాటు జూల అవినాష్ ఉన్నారు

## జెడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతాం..

ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బహుజన్ సమాజ్ పార్టీ

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 3,** మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ ఆధ్వర్యంలో..బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ హాజరై పలువురు యువకులకు కండువా కప్పి బహుజన్ సమాజ్ పార్టీలోకి ఆహ్వానించారు.బిఎస్ పి లో చేరిన వారు షేక్ రహీం బాబా,ఎస్ కే వాజీద్,షేక్ సర్వే అలం ఈ కార్యక్రమంలో..మండల అధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్ పాల్గొన్నారు. అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ. రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాలో జడ్పీటీసీ ఎంపీటీసీ లు గెలుపే లక్ష్యంగా..బరిలోకి దిగుతామని, జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులను ఇప్పటికే సంసిద్ధం చేశామని,జడ్పీ చైర్ పర్సన్ ఎన్నికలో బహుజన్ సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు,బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.

## సంఘం అభివృద్ధికి కృషిచేస్తా



**అగ్నిధార న్యూస్ మంథని :** బోయినిపేట లక్ష్మీ దేవి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంథని పట్టణంలోని బోయినిపేట ముదిరాజ్ సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం కుల పెద్దలుగా అట్టెం రాజు, సుంకరి జగదీశ్వర్, పోతరవేణి నడిపి రాజు లను ఎన్నుకున్నారు. కోశాధికారిగా రాచకొండ రాజేందర్ రికార్డు అసిస్టెంట్ గా జడిగల రాము లను నియమించారు. నూతనంగా ఎన్నికైన వారిని సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందించారు. ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులు హామీ ఇచ్చారు.

## మృతుడి కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేత

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన కల్వకోలు లక్ష్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ స్థానిక నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు 3,000 వేల రూపాయలు ఆర్థిక సాహాయం అందించారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, నాయకులు కృష్ణయ్య గౌడ్, ఎల్ మల్లేష్, చింతకాయల లక్ష్మణ్, నీరడి స్వామి, మిడత రమేష్, చీపురి గోపాల్, కల్వకోల్ మల్లేష్, కల్వకోలు శ్రీశైలం, కల్వకోలు ఆంజనేయులు, గ్రామస్తులు కృష్ణయ్య శంకరయ్య, అంజయ్య వేణు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాబోవు రోజుల్లో తెలంగాణలో పాగా వేస్తాం.

మంథని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల సునీల్ రెడ్డి.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో విజయదుందువి మోగించి పాగా వేస్తుందని పెద్దపెల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జి సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివార స్వామి ఆలయ ప్రాంగణంలో మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే నూతనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్ర రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నేతృత్వంలో తెలంగాణలో బిజెపి పార్టీ బలోపేతం అవుతుంది అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ పూర్తిస్థాయిలో గెలిచేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సునీల్ రెడ్డి అన్నారు. గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను మోడీ చేస్తున్న ప్రజా ఉపయోగకరమైన పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి రాము, మట్ట శంకర్, జంగేపల్లి అజయ్, మల్లారపు అరుణ్, తదితరులు పాల్గొన్నారు. కమాన్ పూర్ మండల బిజెపి కమిటీ వీరే. కమాన్ పూర్ మండల బిజెపి అధ్యక్షునిగా కొయ్యడ సతీష్ గతంలోనే నియమించగా ప్రస్తుతం కమిటీ ఇలా ఉంది ఉపాధ్యక్షులుగా బర్ల సదానందం (జూలపల్లి) బుధర్తి శ్రీనివాస్( నాగారం). కొమ్ము శ్రీనివాస్ ( కమాన్ పూర్) పిల్లి చంద్రయ్య ( గుండారం) ప్రధాన కార్యదర్శులుగా పంతకాని విశ్వతేజ ( నాగారం) పెద్దపల్లి శ్యాంసుందర్ (కమాన్ పూర్) కార్యదర్శులుగా మూర ప్రశాంత్ ఇరుగు (సిద్ది పల్లె )ఇరుగు రాళ్ల శ్రీనివాస్ (జూలపల్లి)అగ్గి శ్రావణ్( పేరా పల్లి) ఈ కమిటీని చందుపట్ల సునీల్ రెడ్డి ప్రకటించారు. మరిన్ని కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచితంగా ల్యాప్టాప్ ల పంపిణీ

ప్రపంచంతో పోటీపడేలా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తన వంతు సహకారం

మెరుగైన విద్యను పొందడాని కె డిజిటల్ కంప్యూటర్

టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ పట్టణ కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల కు తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ మరియు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచితంగా 8 ల్యాప్టాప్ లను విద్యార్థులకు అందజేసిన టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న డిజిటల్ ప్రపంచంతో పోటీగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా సన్నద్ధం కావాలని,వారికి కావాల్సిన సదుపాయాలను కల్పించి,వారిలోని ప్రతిభను ప్రోత్సహించి వారిలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాడానికి తన వంతు ప్రయత్నంగా ల్యాప్టాప్ లను అందజేస్తున్నాని,డిజిటల్ యుగంలో విద్యార్థులు మరింత సమగ్రమైన,మెరుగైన విద్యను పొందడానికి డిజిటల్ కంప్యూటర్ తరగతులు సహాయ పడుతాయని, విద్యార్థులు కంప్యూటర్ కోడింగ్ లాంటి తదితర కొత్త విషయాలపై పాఠశాల దశలోనే అవగాహన కల్పించాలని, కార్పొరేట్ విద్యాలయాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముందుకు సాగాలని తదనుగుణంగా తన వంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా పాఠశాలకు సహాయం అడిగిన వెంటనే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పందించి, సహాయ సహకారాలు అందిస్తున్నారని, గతంలో విద్యార్తులకు వాష్ రూమ్స్ విషయంపై స్పందించి వెంటనే 1 లక్ష రూపాయలతో వాటికి మరమత్తులు చేయించారని, అలాగే ఈరోజు మా విద్యార్థులు అడిగిన వెంటనే ఉచితంగా ల్యాప్టాప్ లను అందించి అన్ని విధాలుగా మా పాఠశాలను సహాయ, సహకారాలు అందిస్తూ మా విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారని వారికి మా పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం, ఉపాధ్యాయులు మురళితో పాటు సీనియర్ నాయకులు దశరథ్ నాయక్,లాలూ నాయక్, నర్సింగ్,రమేష్,రఘు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్,రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత కన్నా వ్యాపారమే లక్ష్యంగా మారిన విద్యా రంగం

కార్పొరేట్ దాటికి కష్టాల్లో బడ్జెట్ పాఠశాలలు



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** దేశవ్యాప్తంగా కార్పొరేట్ పాఠశాలల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఏసితరగతి గదులు, ఐప్యాడ్‌లు, సాంకేతిక పాఠాలు అంటూ విద్యను వ్యాపారంగా మలుస్తున్న ఈ పాఠశాలలు విద్యా ప్రమాణాలను గణనీయంగా దెబ్బతీశాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల్లో అభ్యాస పద్ధతులు, సృజనాత్మక ఆలోచనలకు బదులు మార్కులపై మాత్రమే దృష్టి పెట్టే విధానం కార్పొరేట్ పాఠశాలల్లో హంగుగా మారింది. విద్యార్థులు ఏం నేర్చుకుంటున్నారన్న దానికంటే, వారు పరీక్షల్లో ఎంత మార్కులుస్కోర్ చేస్తారన్నదే ప్రధానంగా మారింది.పలువురు విద్యావేత్తల వాదన ప్రకారం ఇలాంటి పాఠశాలలు చదువును జీవన నైపుణ్యంగా కాకుండా, కేవలం ర్యాంకుల పోటీగా మలుస్తున్నాయి. పిల్లల్లో స్వతంత్ర ఆలోచనశక్తికి చోటుండటం లేదు.పాఠశాలలు కాదు బ్రాండ్లు!ఈ పాఠశాలలు చదువుతో పాటు తమను ఒక "బ్రాండ్"గా నిలబెట్టుకోవడానికి భారీ స్థాయిలో ప్రకటనలు చేస్తున్నాయి. టీవీ, హోర్డింగ్‌లు, సోషల్ మీడియా ద్వారా "100% రిజల్ట్స్ స్టేట్ ర్యాంక్స్ వంటి ప్రచారాలపై భారీ ఖర్చు చేస్తూ తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. వారి మాటలకు తల్లిదండ్రులు వారి స్థాయికి మించి పిల్లలపై ఖర్చు పెడుతున్నారు కార్పొరేట్ పై తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడం వలన బడ్జెట్ పాఠశాలలో ఉన్న విద్యార్థుల ఆ కారణంగా తీసుకువెళ్లి కార్పొరేట్ పాఠశాలలో చెప్పిస్తున్నారు అందువలన బడ్జెట్ పాఠశాలల పరిస్థితి గందరగోళానికి గురవుతూ కష్టాల్లో కోరికపోతున్నారు. కార్పొరేట్ విధానాల వలన విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుందిఈ తత్వం వల్ల విద్యార్థులపై అకారణ ఒత్తిడి పెరుగుతోంది. విద్య అనేది ఆనందంగా ఉండాల్సిన ప్రక్రియ కాగా, ఇప్పుడు అది ప్రయోజనల కోసం నడిచే రేసుగా మారింది. ఫలితంగా మానసిక ఒత్తిడి, నిరుత్సాహం ఆత్మవిమర్శలు పెరిగిపోతున్నాయి.నాణ్యమైన బోధన క్షీణత సాధారణంగా బోధనలో ఉండాల్సిన విలువలు, వ్యక్తిత్వ వికాసాన్ని ప్రోత్సహించే అంశాలు, జ్ఞానవృద్ధికి అవసరమైన ప్రశ్నలు, అన్వేషణ వంటి అంశాలు ఇప్పుడిప్పుడే లేవు. క్లాసులు ఇప్పటికీ బిట్ పేపర్ల మీద ఆధారపడినట్టే ఉన్నాయి. కార్పొరేట్ పాఠశాలల వృద్ధి ఒకవైపు సౌకర్యాలను పెంచినా, మరొకవైపు విద్యా విలువలను నశింపజేస్తోంది. విద్యను వ్యాపారంగా చూడటం వల్ల విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి నష్టం జరుగుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం, తల్లిదండ్రులు, విద్యావేత్తలు స్పందించి సరైన మార్గదర్శకాలు అమలుచేయాల్సిన అవసరము ఉంది.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా పూర్తి ఇంటి నిర్మాణాలకు చేయూత

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గం లోని మాడుగుల మండలం అప్పరెడ్డిపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అసంపూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా నిరుపేద కుటుంబాలకు చెందిన పలేటి నరసింహ తండ్రి రాములు, పల్లెటి రాములు తండ్రి పోచయ్య, ఇంటి నిర్మాణాల కోసం ఉప్పల చారిటబుల్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది. ఈ రెండు కుటుంబాలు పల్లెటి నరసింహ మరియు రాములు కుటుంబాల సభ్యులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పు రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పల్లెటి పద్మ యాదయ్య, వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ అధికారులను కలిసిన ఆర్టీఎ మెంబర్



**అగ్నిధార న్యూస్ మంథని :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఏసిపి మడత రమేష్ లను గురువారం పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఆర్టిఏ మెంబర్ గా నియామకం తరువాత మొదటి సారి ఉన్నతాధికారులను కలిసిన సందర్భంగా వారితో పలు సమస్యలపై చర్చించారు. రోడ్డు భద్రతపై, ప్రమాదాల నివారణ కు తీసుకోవాల్సిన చర్యలపై, ప్రజల్లో అవేర్నెస్ కార్యక్రమల పై ఇతర పలు సమస్యలపై మాట్లాడడం జరిగిందని అన్నారు. పలు అంశాలపై సానుకూలంగా స్పందించినందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఏసిపి మడత రమేష్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

## బి ఎల్ ఓ లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలి.

మంథని ఆర్డిఓ సురేష్.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** బి ఎల్ ఓ లు తమకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలని మంథని ఆర్డిఓ సురేష్ అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామంలో గల రైతు వేదికలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి ఆధ్వర్యంలో బి ఎల్ వో లకు ఒకరోజు శిక్షణను మాస్టర్ ట్రైనర్ మెరుగు రాజమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సురేష్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా బిఎల్వోలకు ఈ నెల మూడో తేదీ నుండి 17వ తేదీ వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు నమోదు చేయాలని అలాగే ఎవరైనా ఊరు విడిచి వెళ్ళిపోతే వారి పేరును తొలగించాలని పేర్కొన్నారు. ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి పేర్లను సైతం తొలగించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారి ఇంటింటికి తిరుగుతూ సర్వే నిర్వహించి వారి వివరాలను సేకరించాలని ఎవరైనా నమోదు గాని వ్యక్తులు ఉంటే వారి పేర్లను ఓటర్ లిస్టులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇనస్పెక్టర్ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ యువసేన 86,000/- ఆర్థిక సాయం.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రానికి హనుమాన్ నగర్ కు చెందిన నగునూరి అనిల్ కి అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చేరగా, మెదడులో రక్తం గడ్డ కట్టినది అని చికిత్స నిమిత్తం 4 లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతుంది అని వైద్యులు చెప్పారు. అప్పటికే 2 లక్షల వరకు అప్పు చేసి వైద్యం చేయించిన వారి తల్లితండ్రులు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కాగా, వారి పరిస్థితి కి చలించిన ఛత్రపతి శివాజీ యువసేన తరుపున వారు, మనిషికి మనిషి సాయంగా మానవత్వాన్ని బ్రతికించండి అంటూ... కార్యకర్తలు మిత్రులు , కమాన్ పూర్ ప్రజలు , సోషల్ మీడియా ద్వారా అందరూ కలిసి జమ చేసిన రూపాయలు 86,000/- (ఎనబై ఆరు వెయ్యి) లను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు జంగపెల్లి సతీష్ మాట్లాడుతూ పది, యాబై, వంద, వెయ్యి ఇలా సహాయం చేసిన ప్రతి ఒక్కరూ మనసుల్లో మానవత్వం ఇంకా బ్రతికే ఉందని వారు నిరూపిస్తున్నారు అని, ఇలాగే ఇలాంటి సహాయ కార్యక్రమాలు మును ముందు కూడా కొనసాగుతయని, సాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. , ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మచ్చగిరి రాము, , ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్ , నాయకులు గన్నవరపు రవి, మల్యాల శేఖర్, మోర ప్రశాంత్, జంగపెల్లి శ్రీనివాస్, రవి, మాదూరి చందు, కోలేటి సతీష్, మెరుగు కుమార్, కమ్మగోని అనిల్, తుండ్ల శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, గుంజపడుగు రాజు , నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేత

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన కల్వకోలు లక్ష్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ స్థానిక నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు 3,000 వేల రూపాయలు ఆర్థిక సాహాయం అందించారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, నాయకులు కృష్ణయ్య గౌడ్, ఎల్ మల్లేష్, చింతకాయల లక్ష్మణ్, నీరడి స్వామి, మిడత రమేష్, చీపురి గోపాల్, కల్వకోల్ మల్లేష్, కల్వకోలు శ్రీశైలం, కల్వకోలు ఆంజనేయులు, గ్రామస్తులు కృష్ణయ్య ,శంకరయ్య, అంజయ్య, , వేణు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ శేఖర్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని కుప్పగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లోనిపల్లి గ్రామంలో దుబ్బ మోహన్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ 4.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తు వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో, నాగయ్య గౌడ్. గోరేటి. దశరథం దుబ్బ దేవయ్య. అన్వర్. హుస్సేన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## సుంకిరెడ్డి రాఘ వేంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

మండల పరిసరాల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణ టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్

ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్ మరియు శంకర నేత్రాలయ చెన్నై వారు కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ నిర్వహించడం జరుగుతుందని కల్వకుర్తి మున్సిపాలిటీ మరియు మండల ప్రజలు, ఉర్కొండ మండల పరిసర గ్రామ ప్రజలు జులై 05వ తేదీ శనివారం నుండి 13వ తేదీ ఆదివారం వరకు.ప్రతి రోజు ఉదయం 09:00 గం.ల నుండి మధ్యాహ్నం 01:00 గం.ల కంటి పరీక్షలు చేయించుకోవాలని,ఉచిత కంటి పరీక్షలతో పాటు,కంటి శుక్లాలకు ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ కె హైమావతి సమీక్ష





**హుస్నాబాద్ :** హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూహుస్నాబాద్ నుండి కొత్తపల్లి 4 వరసల రహదారి నిర్మాణం పనులు ఆయా శాఖల అధికారులు వేగంగా పర్మిషన్ లు ఇవ్వాలని టెండర్ విధానం పూర్తి చేసి రోడ్లు ఇరువైపుల చెట్లు నరకడం, తొలగించడం ఈ నెల చివరకల్ల పూర్తి చేయాలని రోడ్డు పనులు మొదలవ్వాలని ప్రతి పని ఒక టైం ఫ్రేమ్ పెట్టుకుని పనిచేయాలని అర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.అంతక్క పేట లో 220కెవి విద్యుత్ జంక్షన్ 10 ఎకరాల స్థల తహసిల్దార్ దగ్గర రెడీ గా ఉందని ట్రాన్స్కో అధికారులు వెంటనే ఆయా అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లెల గడ్డ వద్ద శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల కు సంబంధించిన స్థల సేకరణ పూర్తి చేశామని రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని అనుమతులు రాగానే ఇంజనీరింగ్ అధికారులకు అందిస్తామని తెలిపారు.కొత్తచెరువు బండ్ డెవలప్మెంట్ కోసం ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇవ్వాలని తెలిపారు.రంగనాయక సాగర్ నుండి నీటిని అందించడం కోసం బస్వాపూర్, పోరెడ్డి పల్లి లో కాలువల భూ సేకరణ ప్రక్రియ అవార్డ్ స్టేజ్ పూర్తయిందని తెలిపారు.హుస్నాబాద్ నుండి జనగాం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణం ప్రపోజల్ స్టేజ్ లో ఉందనీ నాక్ సెంటర్ కోసం స్థల సేకరణ పూర్తయిందని తెలిపారు.హుస్నాబాద్ రింగ్ రోడ్డు ప్లానింగ్ చేసి మూలమలుపులు ఎక్కువగా లేకుండా వాహనదారులు సులభంగా వెళ్లేందుకు మ్యాపింగ్ చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు .హుస్నాబాద్ లో అర్టిఎ యూనిట్ ఆఫీస్ కోసం ల్యాండ్ అందించామని ప్రపోజల్ స్టేజ్ ఉందని తెలిపారు.డిగ్రీ కళాశాలలో పి జి కోర్సెస్ ఏం.కామ్ కోర్సు 60 సీట్లు మజూరైయ్యాయని, ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ అయిన ఇల్లు గ్రౌండింగ్ కలవాలని ఏంపిడిఓ, మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు.150 పడకల ఆసుపత్రి, కోహెడ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ క్యాంప్లెక్స్ నిర్మాణం, ఇండస్ట్రియల్ పార్కు, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, సింగరాయకొండ ప్రాజెక్ట్ ద్వారా కొత్త ఆయకట్టుకు నీరు అందించడం కోసం కాలువల భూ సేకరణ పనుల, స్పోర్ట్స్ స్టేడియం లో ఆడిటోరియం, స్విమ్మింగ్ పూల్, జిమ్ ప్రపోజల్ గూర్చి తదితర అభివృద్ధి కార్యక్రమాల గూర్చి అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ రామ్మూర్తి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిగాచిపై ప్రభుత్వం కీలక నిర్ణయం.. కమిటీ ఏర్పాటు



**హైదరాబాద్ :** శవ్యాప్తంగా సంచలనం సృష్టించి తీవ్రవిషాదం రేపిన సిగాచి పరిశ్రమ ప్రమాదం విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో ఉన్న ఆ పరిశ్రమలో ఏం జరిగిందో తెలుసుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చే?సంది. ఇందు?ల నలుగురు శాస్త్రవేత్తలు ఉన్నారు. ప్రమాదానికి కారణాలు తెలుసుకొని భవిష్యత్‌లో ఇలాంటివి నివారించే ఉద్దేశంతో ఈ కమిటీ కీలక సూచనలు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీకి చైర్మన్ గా డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఉంటారు. డా.టి. ప్రతాప్ కుమార్, డా. సూర్య నారాయణ, డా.సంతోష్ గుగే సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దుర్ఘటనపై విచారణ చేసి బాధితులతో మాట్లాడి నెల రోజుల్లో నివేదిక సమర్పించాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. సిగాచి పరిశ్రమలో ప్రమాదంపై దర్యాప్తునకు నియమించిన కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ఎమెరిటస్ శాస్త్రవేత్తగా ఉన్నారు. సభ్యుడిగా ఉన్న టి. ప్రతాప్ కుమార్ ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్, సూర్యనారాయణ మాత్రం చెన్నైలోని సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో శాస్త్రవేత్తగా పని చేసి రిటైర్ అయ్యారు. సంతోష్ గుగే పుణేలోని నేషనల్ కెమికల్ ల్యాబొరేటరీ భద్రతా అధికారి ఉన్నారు. సిగాచి ఇండస్ట్రీలో అసలు ప్రమాదం ఎలా జరిగింది. రియాక్టర్ పేలుడు వల్ల ప్రమాదం జరగలేదని కంపెనీయే స్వయంగా చెబుతుంది. మరి ఇంత ఘోరానికి కారణం ఏంటి అనేది తేల్చాలని వెంకటేశ్వరరావు కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. పరిశ్రమలో భద్రతా లోపాలు ఉన్నాయా ఉంటే వాటిని కంపెనీ గుర్తించలేదా? ఇలా లోతైన దర్యాప్తు చేయాలని సూచించింది. దీంతోపాటు ఇలాంటి ప్రమాదకరమైన పరిశ్రమల్లో దుర్ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది కూడా సూచించనున్నారు. ఈ పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ఫ్యాక్టరీల డైరెక్టర్ ప్రాథమికంగా విచారించారు. ఆ నివేదికను ప్రభుత్వానికి అప్పగించారు. ఈ నివేదికను అధ్యయనం చేసిన తర్వాత నిపుణుల కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాథమిక దర్యాప్తు నివేదికను ముందుగా ఈ కమిటీ పరిశీలిస్తుంది. అనంతరం పరిశ్రమలో పర్యటించి అక్కడి పరిస్థితులు తెలుసుకుంటుంది. పరిశ్రమ యాజమాన్యం, పరిశ్రమలో పని చేసే సిబ్బంది, కన్సల్టెంట్లు, ఇతర సంస్థల ప్రతినిధులు, అధికారులతో మాట్లాడబోతోంది.

# హైదరాబాద్ కు ఖర్గే



**హైదరాబాద్ :** గాంధీ భవన్లో శుక్రవారం ఖర్గే బిజీ బిజీగా గడపనున్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా మల్లికార్జున్ ఖర్గే ఉదయం గాంధీ భవన్‌లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ నేతృత్వం వహిస్తున్నారు. ఇందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ నుంచి ఏఐసీసీలో ప్రాతినిధ్యంవహిస్తున్న కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, రేణుకా చౌదరి, జానారెడ్డి వంటి కొందరు సీనియర్ నేతలు పాల్గొంటారు. ఈ సమావేశంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై పూర్తి స్థాయిలో సమగ్ర విశ్లేషణ చేయనున్నారు. ప్రభుత్వ పాలనాతీరును, ప్రజా స్పందనను సమీక్షించనున్నారు. పార్టీలో అంతర్గత సమస్యల పరిష్కారంపైన ఈ సమావేశంలో చర్చించనున్నారు. పార్టీకి ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఎదుర్కొనే వ్యూహాలపై చర్చ జరగనుంది. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలపై ఖర్గే ఈ సమావేశంలో దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం తర్వాత ఖర్గే గాంధీ భవన్‌లోనే పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సీఎం, పీసీసీ చీఫ్, సీనియర్ మంత్రులు సహా టీపీసీసీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారు. ఈ సమావేశంలో వారి నుంచి అభిప్రాయాలు, ఆలోచనలు, సూచనలు స్వీకరిస్తారు. పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నేతలను సంసిద్ధం చేయడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. పార్టీలో ఐక్యతను, క్రమశిక్షణను పెంపొందించేలా అఖిల భారత అధ్యక్షుడు ఖర్గే పలు సూచనలు చేసే అవకాశం ఉంది.దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను పటిష్టం చేసే కార్యక్రమాల్లో భాగంగా, తొలిసారిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే క్షేత్ర స్థాయి నాయకత్వాన్ని నేరుగా కలిసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ నాయకత్వం ఇలాంటి సభ నిర్వహించలేదని చెబుతున్నారు. జిల్లా, బ్లాక్, గ్రామ అధ్యక్షులను ఈ సమావేశం ద్వారా ఖర్గే నేరుగా కలవనున్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలను సమీక్షించడం, సంస్థాగత లోపాలను సరిదిద్దేలా మార్గనిర్దేశం చేయడం, గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసే వ్యూహాలను ఇక్కడ చర్చించనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్దేశాలను, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పార్టీ అధ్యక్షుడు సూచనలు ఇవ్వనున్నారు.

ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొననున్న ఖర్గే

పార్టీ సంస్థాగత వ్యవహారాలపై గాంధీ భవన్‌లో, పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్టం చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనంలో పాల్గొననున్న ఖర్గే, ఈ పర్యటనలో ప్రజలతోనూ ముచ్చటించనున్నారు. ఇందుకోసం తెలంగాణ కాంగ్రెస్ ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం నుంచి బహిరంగ సభను ఏర్పాటు చేసింది. ఇందు కోసం తెలంగాణ జిల్లాల నుంచి జన సమీకరణ చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాల అమలు, వాటి ఫలితాలను ప్రజలకు వివరించనున్నారు. ఆరు గ్యారంటీ పథకాల అమలు తీరును, ప్రభుత్వ పాలన విజయాలను చెప్పే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ సభ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు, యువత, కార్మికులు, రైతులను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. దీంతో పాటు బీఆర్ఎస్, బీజేపీ పార్టీల విమర్శలను పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తిప్పికొట్టే అవకాశం ఉంది.

## ఖర్గే సభను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,నేడు హైదరాబాదులోని ఎల్ బి స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ విండో చైర్మన్, డైరెక్టర్లు,తాజా మాజీ ప్రజాప్రతి నిధులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయం 10:00 గంటలకు తలకొండపల్లి లోని స్వామి వివేకానంద విగ్రహం దగ్గర అందుబాటులో వుండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

### సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో బాధితుల కు అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,ఈసందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. అనంతరం బాధితులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వెంకటయ్య గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మిర్యల శ్రీనివాస్ రెడ్డి,జమ్మూల శ్రీకాంత్,యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన పొట్లపల్లి మాధవి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో 25 వేల రూపాయల చెక్కును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలీ సురేందర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్, సంతు యాదవ్,శివకృష్ణ లతో కలసి యువజన కాంగ్రెస్ నాయకుడు ఫక్రుద్దీన్ బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుడు ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నియోజక వర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. అనంతరం బాధితురాలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,కాసు శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన దాస మురారి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,3,000శతాబ్ది టౌన్ షిప్ ఛైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,4,000దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, 3000 మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ మాజీ సర్పంచ్ శ్రీశైలం ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో, దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, రాజమోని శంకర్, అంబటి బిక్షపతి, తుమ్మల మల్లేష్, బక్కి వేణు, జినుకుంట్ల నవీన్ గౌడ్, వర్కలా శ్రీను, దాస సత్యనారాయణ అంబటి ఇస్త్రారీ.రావిచేడ్ లక్ష్మయ్య. రాజమోని జంగయ్య, , వారి కుటుంబ సభ్యులు దాస వెంకటరమణ,మరియు దాస విజయ్ వారి కులస్థులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది గమనించారా..
## పవన్ హరిహర వీరమల్లు ట్రైలర్‌లో మోదీ డైలాగ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఎన్నో రోజులుగా హరిహర వీరమల్లు సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్లుగా కొనసాగుతున్న ఈ మూవీ షూటింగ్ ఎట్టకేలకి పూర్తైంది. అయితే పలుమార్లు వాయిదా పడిన ఈ మూవీ ఎట్టకేలకు జూలై 24న విడుదల కానుంది. క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. కొంత భాగం షూటింగ్ పూర్తయ్యాక ఈ చిత్రం నుంచి క్రిష్ తప్పుకున్నారు. ఏఎం రత్నం, దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. పవన్ కళ్యాణ్ నటించిన తొలి పాన్ ఇండియా చిత్రం ఇదే కావడం విశేషం. కొద్ది సేపటి క్రితం మూవీ ట్రైలర్ విడుదల చేయగా, ఇది ఫ్యాన్స్‌లో అంచనాలు భారీగా పెంచింది. 2 నిమిషాల 57 సెకన్ల నిడివితో ట్రైలర్ రిలీజ్ అయింది. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం.. ఈ దేశ శ్రమ బాద్షా పాదాల కింద నలిగిపోతున్న సమయం.. ఒక వీరుడి కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం అంటూ వాయిస్ ఓవర్ తో ట్రైలర్ మొదలవుతుంది. ఆ తర్వాత ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ ఎలాంటి అరాచకాలు చేస్తారో చూపిస్తారు. ఈ భూమ్మీద ఉన్నది ఒక్కటే కోహినూర్.. దాన్ని కొట్టి తీసుకురావడానికి తిరుగులేని రామబాణం కావాలి అని తనికెళ్ళ భరణి డైలాగ్ చెప్పినప్పుడు గుర్రాన్ని ఛేజ్ చేస్తూ పవన్ పవర్ ఫుల్ ఎంట్రీ ఇవ్వడం ఫ్యాన్స్‌కి గూస్ బంప్స్ తెప్పించింది. ఇప్పటి వరకు మేకల్ని తినే పులుల్ని చూసి ఉంటారు.. ఇప్పుడు పులుల్ని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ పవన్ చెప్పే డైలాగ్ ట్రైలర్ లో హైలైట్. చివర్లో బాబీ డియోల్ ఆంధీ వచ్చేసింది అని పవన్ ని తుఫాన్ తో పోల్చడం మరో హైలైట్. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ..పవన్ నహీ.. ఆంధీ హై అని మాట్లాడిన విషయం తెలిసిందే. ఇప్పుడు మోదీ చెప్పిన డైలాగ్ పవన్ సినిమాలో వినిపించడంతో ఈ డైలాగ్‌ని తెగ వైరల్ చేస్తున్నారు.

# ఓర చూపులతో పిచ్చెక్కిస్తున్న శ్రీలీల



# సుహాస్ రామా... భలే ఛాన్సు భామా



జూలై 11 విడుదల కావాల్సిన అనుష్క ఘాటీ మళ్ళీ వాయిదా పడటం దాదాపు ఫిక్స్. ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు బ్యాలన్స్ ఉండటం వల్లే రేసు నుంచి తప్పుకున్నట్టు ఫ్రెష్ అప్డేట్. అందుకే ప్రమోషన్లు చేయకుండా సైలెంట్ గా ఉన్న యువి క్రియేషన్స్ మొత్తం వర్క్ అయ్యాక కొత్త డేట్ మీద నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇదిలా ఉండగా ఘాటీ వాయిదా సుహాస్ కు చాలా పెద్ద ప్లస్ కానుంది. ఎందుకంటే తన కొత్త సినిమా ఓ భామ అయ్యో రామా జూలై 11నే వస్తోంది. ప్రమోషన్లు చేస్తున్నారు, ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. మొన్న మహా న్యూస్ ఛానల్ మీద దాడి జరిగినప్పుడు సుహాస్ అక్కడే ఉన్నాడు. చాలా పోటీగా మారుతుందనుకున్న ఘాటీ తప్పుకోవడంతో ఓ భామ అయ్యో రామా మీద ఆడియన్స్ అటెన్షన్ వెళ్ళిపోతుంది. అసలే సోలోగా సరైన హిట్ కోసం ఎదురు చూస్తున్న సుహాస్ ఆశలన్నీ దీని మీద ఉన్నాయి. రైటర్ పద్మభూషణ్ తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ దొరకలేదు. ఎప్పుడో ఒప్పుకుని చేసిన గొర్రె పురాణం, శ్రీ రంగనీతులు లాంటివి దారుణంగా ఫ్లాప్ కాగా అంబాజీ పేట మ్యారేజీ బ్యాండు కొంత పర్వాలేదనిపించుకుంది. దిల్ రాజు నిర్మించిన జనక అయితే గనక మీద నమ్మకంతో సుహాస్ ఓవర్సీస్ హక్కులు కొంటే అదేమో ఇంకో సూపర్ ఫ్లాప్ చేతిలో పెట్టి కష్టం, నష్టం రెండూ మిగిల్చింది. ఆర్టిస్టుగా ఎంత బిజీగా ఉన్నా సుహాస్ సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఓ భామ అయ్యో రామా కంటెంట్ చూస్తుంటే మంచి ఎంటర్ టైన్మెంట్ ఉన్నట్టే అనిపిస్తోంది. కాకపోతే బజ్ లేని ఇలాంటి టైంలో వసూళ్లు రావాలంటే పాజిటివ్ టాక్ చాలా కీలకం. అందులోనూ బాక్సాఫీస్ కొంచెం అప్ అండ్ డౌన్ లో ఉంది. కుబేర హిట్టయినా కన్నప్ప ఆశించిన స్థాయిలో దూసుకెళ్లడం లేదు.తమ్ముడు ఫలితం ఎల్లుండి వస్తుంది. ఈ నేపథ్యంలో ఓ భామ అయ్యో రామా కనక క్లిక్ అయితే థియేటర్ ఆడియన్స్ వస్తారు.సుహాస్, కీర్తి సురేష్ జంటగా నటించిన ఉప్పు కప్పురంబు జూలై 4 నేరుగా అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కాబోతోంది.



# ఆ తేడా పట్టించుకోను.. 'తమ్ముడు'తో నా డ్రీమ్ నెరవేరింది

ఇంటర్నెట్ డెస్క్: 'చూసీ చూడంగానే' తెలుగు ప్రేక్షకులకు నచ్చేసింది. 'మిడిల్‌క్లాస్ మెలొడీస్'లో సంధ్యగా, 'స్వాతిముత్యం'లో భాగ్యలక్ష్మిగా సాఫ్ట్‌గా కనిపించి.. ఇప్పుడు చిత్రగా యాక్షన్ చూపించేందుకు సిద్ధమైంది. ఆ నటి ఎవరో కాదు వర్ష బొల్లమ్మ 'తమ్ముడు'లో పవర్‌ఫుల్ పాత్ర పోషించిన ఆమె ఆ మూవీ విశేషాలను మీడియాతో పంచుకుంది. నితిన్ హీరోగా దర్శకుడు శ్రీరామ్ వేణు తెరకెక్కించిన చిత్రమిది. సప్తమీ గౌడ, లయ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. సినిమా శుక్రవారం విడుదల కానుంది. వర్ష చెప్పిన సంగతులివీ.. "శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో ఇంతకుముందు 'జాను' సినిమాలో నటించా. లుక్ టెస్ట్ చేసి 'తమ్ముడు'లో ఎంపిక చేశారు. శ్రీరామ్ వేణు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుందని, ఇబ్బంది అయితే చెప్పమని అన్నారు. దాన్ని సవాలుగా తీసుకుని చేస్తానని చెప్పా. అలా చిత్ర పాత్రలో నటించే అవకాశం వచ్చింది. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే చేసే క్యారెక్టర్ చిత్రది. నేను నిజ జీవితంలో అందుకు పూర్తి భిన్నం" "హీరో క్యారెక్టర్ జైకి, చిత్ర డ్రైవింగ్ ఫోర్స్‌లా ఉంటుంది. ఈ రెండు పాత్రల మధ్య అనుబంధం అందరినీ ఆకట్టుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్న నా కల ఈ సినిమాతో నెరవేరింది. 'బిగిల్' తర్వాత శారీరకంగా ఎక్కువ కష్టపడిన సినిమా ఇదే. తమ్ముడు' టైటిల్ ఈ కథకు సరిపోతుంది. పవన్ కల్యాణ్ సూపర్ హిట్ మూవీ టైటిల్‌తో మా సినిమా తెరకెక్కడం ఆనందంగా ఉంది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన లయ ఈ సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఆమె ప్రయాణం స్ఫూర్తిదాయకం. సెట్స్‌లో ఆమె మాతో ఎన్నో విషయాలు పంచుకునేవారు" "సహజత్వం కోసం మారేడుమిల్లి అడవిలో చిత్రీకరణ చేశాం. పాత్రను బట్టి లయ చెప్పులు లేకుండా నటించారు. దీంతో రోజూ గాయాలయ్యేవి. అయినా ఆమె ఉత్సాహంగా షూటింగ్‌లో పాల్గొనేవారు. నితిన్ చాలా సరదాగా ఉంటారు. జోక్స్‌తో ఆయన్ను నేను విసిగించేదానిని" "హీరోయిన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ అనే తేడాను నేను పట్టించుకోను. 'వర్ష బాగా పెర్ఫామ్ చేసింది' అనే పేరు తెచ్చుకుంటే చాలు. ఈ విషయంలో నిత్యా మేనన్ స్ఫూర్తి. ప్రస్తుతం 'కానిస్టేబుల్ కనకం' వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నా. మరో సిరీస్ టైటిల్ ఖరారు కాలేదు. రెండు సినిమాల వివరాలు త్వరలో చెబుతా. సైకో కిల్లర్ క్యారెక్టర్ ప్లే చేయాలన్నది నా డ్రీమ్" అని చెప్పారు.



# హీరోలు కలవకుండా వార్ 2 ప్రమోషన్లు

అదేంటి అంత పెద్ద ప్యాన్ ఇండియా మల్టీస్టారర్ ప్రమోషన్లలో హీరోలు కలవకపోవడం ఏమిటని అనుకుంటున్నారా. అసలు మెలిక ఇక్కడే ఉంది. ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న వార్ 2 కోసం యష్ రాజ్ ఫిలింస్ ఒక వెరైటీ స్ట్రాటజీ వేస్తోంది. అదేంటంటే పాతిక రోజుల పాటు జరిగే ప్రమోషన్లు, ఈవెంట్లు, ఇంటర్వ్యూలలో ఎక్కడా జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలిసి పాల్గొనరట. ఏదైనా, ఎక్కడైనా సరే విడివిడిగానే కనిపిస్తారు. ఎంత పెద్ద మీడియా అడిగినా సరే సపరేట్ గా వస్తారు తప్పించి చేతుల్లో చేతులు వేసుకుని మాత్రం కాదు. నిర్మాత ఆదిత్య చోప్రా సెంటిమెంట్ ప్లస్ పద్ధతి ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారట. గతంలో వార్ టైంలో కూడా హృతిక్, టైగర్ ష్రాఫ్ లకు సైతం ఇదే ఫాలో అయ్యారు. సక్సెస్ మీట్ నుంచి ఇద్దరినీ కలిపారు. ఇక వార్ 2 విషయానికి వస్తే మొదటిసారి ఒక క్రేజీ కాంబినేషన్ తెరకెక్కింది కాబట్టి దాన్ని పదే పదే టీవీలు, యూట్యూబ్ లో చూపిస్తూ ఉంటే బిగ్ స్క్రీన్ మీద చూసేనాటికి థ్రిల్ తగ్గిపోతుందని యష్ అధినేత ఆలోచనట. ఒకేసారి థియేటర్ కు వచ్చాక వాళ్ళ కలయికను చూసినప్పుడు కలిగే కిక్కుని ముందుగానే చంపకూడదనే ఉద్దేశంతో ఇలా ప్లాన్ చేశారన్న మాట. ఒకరకంగా చెప్పాలంటే రాజమౌళికి రివర్స్ ప్లాన్. ఆర్ఆర్ఆర్ కోసం ఆయన ఇద్దరు హీరోలను దేశమంతా తిప్పడం చూశాం. కూలీ నుంచి చాలా పెద్ద కాంపిటీషన్ ఎదురుకుంటున్న వార్ 2 తెలుగు రాష్ట్రాల హక్కులను సితార ఎంటర్ టైన్మెంట్స్ సొంతం చేసుకోవడంతో ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. దేవర తరహాలో థియేటర్లు బాగా దక్కుతాయని వాళ్ళ నమ్మకం. ఏపీ తెలంగాణ కలిపి సుమారు 80 కోట్లకు డీల్ జరిగిందనే టాక్ ఉంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com